
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 233 | కర్నూలు | మంగళవారం సెప్టెంబర్ 23 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

### మేడిన్ ఇండియా మరింత బలోపేతం
### స్వదేశీ వస్తువులనే వినియోగించాలి
### జీఎస్టీ లాభాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం
### అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు నాయుడు




అమరావతి,సెప్టెంబర్ 22(శ్రీచక్ర) జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ. 8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు .గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశర చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ– వేశాం. హెచ్ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ– వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ. 8వేల కోట్ల లబ్ది ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హామీ'అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరిని ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్‌లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్‌లు, అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. అక్టోబర్ 16న ట్రాన్స్‌పోర్టు లాజిస్టిక్స్ , 200 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. లాస్ట్ వన్ వీక్‌లో షాపింగ్ అండ్ కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహిస్తాం. విలేజ్ సెక్ర–టె–రియట్, రైతు సేవాకేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కోక్కరిని ఏర్పాటు–చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్ , ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్‌లు ఇంటర్వ్యూలు, సెలబ్రెటీ–లతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇక్లూడ్ చేస్తుంది. శాండ్ ఆర్ట్ ఇన్ ఏపీ బీచెస్ నిర్వహిస్తాం. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్

### ఐబిఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి: బాబు




విశాఖపట్టణం,సెప్టెంబర్ 22(శ్రీచక్ర) : సంకల్పం ఉంటే మంచి పనులు ఎన్ని అయినా చేయవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 28వ ఈ–గవర్నెన్స్ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. డిజిటల్ ఏపీ సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రముఖ సంస్థల సహకారంతోనే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు– చేస్తున్నాం. ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నాం అని చంద్రబాబు తెలిపారు. సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని మోదీ వచ్చారు. ప్రజలకు మేలు జరిగే నూతన సంస్కరణలు తీసుకొచ్చారు. సాంకేతికతకు అనుగుణంగా మనమూ మారాల్సిన అవసరముందన్నారు. ఇవాళ ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చాయి. ఐటీ రంగంలో భారతీయులకు చాలా నైపుణ్యం ఉంది. నాలెడ్జ్ ఎకానమీకి ఆనాడు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే హైదరాబాద్‌కు మేలు జరిగింది. తలసరి ఆదాయంలో తెలంగాణ ప్రముఖంగా మారింది. ఇవాళ ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీయులే ఉన్నారు. ఐటీ సంస్థల్లో పనిచేస్తున్న భారతీయుల్లో దాదాపు 30 శాతం ఏపీ వారే. ప్రపంచంలోని నలుగురు ఐటీ– నిపుణుల్లో ఒకరు భారత్‌కు చెందినవారు ఉన్నారు. భారతీయ ఐటీ– నిపుణులు ప్రతి నలుగురిలో ఒకరు ఏపీకి చెందినవారే కావడం విశేషం.

# కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

### పారిశ్రామికవేత్తలు పారిపోయేలా ఉండరాదు
### పిసిబిని అడ్డం పెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు
### అధికారులను అప్రమత్తం చేసిన డిప్యూటి సిఎం పవన్

అమరావతి,సెప్టెంబర్22 (శ్రీచక్ర) : పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన



ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు– చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు–చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశర చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన గాలి, స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పీసీబీని అడ్డుపెట్టు–కొని వ్యక్తిగత ప్రయోజనాలను పొందాలని భావించేవారి విషయంలో జాగరూకతతో వ్యవహారించాలని దిశానిర్దేశర చేశారు. ఏపీలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశర చేశారు పవన్ కల్యాణ్. అలా అని పారిశ్రామికవేత్తలను పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని చెప్పుకొచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్దికి కృషి

### స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు రావాలి
### శాసనసభలో మంత్రి లోకేశ్ వెల్లడి

అమరావతి,సెప్టెంబర్22(శ్రీచక్ర) : ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరగాలని, ప్రజలు తమ పిల్లలను ప్రభు÷–తవ బడుల్లోనే చేర్చాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే నా లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అంశంపై సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'మన బడి–మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. యువగళం పాదయాత్ర



సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది తమ లక్ష్యం అని చెప్పారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం దాతల సహకారం కోరుతున్నామన్నారు. భవనాలపై దాతల పేర్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనేది తమ ఉద్దేశం అని అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు– నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే తన లక్షయం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు వంద బడుల్లో అలాంటి పరిస్థితి ఉంది అని మంత్రి లోకేష్ వివరించారు.

# పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణ

### చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జిషీట్
### అంతా అనుమానంగా ఉందన్నమంత్రి లోకేశ్
### ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం

అమరావతి,సెప్టెంబర్ 22(శ్రీచక్ర) పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని.. మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళ్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి సందడి

### అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు
### ఏయేడు 20లక్షల మంది వస్తారని అంచనా
### హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



విజయవాడ,సెప్టెంబర్22(శ్రీచక్ర) :ఈ ఏడాది దుర్గమ్మ దర్శనానికి సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేసినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఎపి మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు, తదితరులు దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ ... తెలుగు ప్రజలందరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా చేశామని, మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు– చేశారని, 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు– చేసినట్లు– వివరించారు. ఈ ఏడాది సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నాం. వీఐపీలకు ప్రత్యేక స్లాట్ ఏర్పాటు– చేశాం.. ఆ సమయంలో వారు దర్శనం చేసుకుంటారు. వీఐపీ యాత్రికులు దర్శనానికి వచ్చినా.. సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు– చేశాం. వైద్య సిబ్బందిని కూడా అందుబాటు–లో ఉంచాం. స్త్రీ శక్తి పథకం వల్ల ఉచిత బస్సుల్లో చాలా మంది మహిళలు వస్తారని ఆశిస్తున్నాం. రాబోయే సంవత్సరాల్లోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శక్తిని, యుక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నా. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అనిత తెలిపారు.

# మహారాష్ట్ర, యూపిలను మించాలి

### ఆదాయం వచ్చే పంటలకు ప్రోత్సాహం
### 25 లక్షల హెక్టార్లకు హార్టికల్చర్ పెంపు
### వ్యవసాయరంగపై చర్చలోసిఎం చంద్రబాబు
### వ్యవసాయాన్ని జగన్ నిర్లక్ష్యం చేశారన్న అచ్చన్నాయుడు

అమరావతి,సెప్టెంబర్ 22(శ్రీచక్ర) :ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అరటి, మిరప, మామిడి, పూలు, టమా టో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియా లు, నిమ్మ సాగును ప్రభుత్వం ప్రోత్స హిస్తోందన్నారు. వచ్చే ఐదేళ్లలో హార్టీ కల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగ మించి.. ఏపీ నెంబర్‌వన్ కావాలని ఆకాక్షించారు. వ్యవసాయ రంగంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో మాటా ్లడారు. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారని సీఎం చెప్పుకొచ్చారు. మాట్లాడిన అనంతరం వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రానికి 41 శాతం ఆదాయం సేవారంగం నుంచి వస్తుంది. ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. పశుసంపదపై 19 లక్షల కుటుంబాలు ఆధారపడ్డాయి. పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి మరింత పెరగాలి. స్వయం సహాయక సంఘాల మహిళల ఆదాయం పెంచుతున్నాం. 157 గోకులాలు వస్తున్నాయి, పశువులకు హాస్టళ్లు తెస్తున్నాం. గోకులాలకు గడ్డి కూడా సరఫరా చేస్తాం. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. రాయలసీమలో హార్టీకల్చర్, మైక్రో ఇరిగేషన్ రావాలనేది నా ఆకాంక్ష. హార్టీకల్చర్‌లో 21 శాతం వృద్ధి రేటు– సాధించాం. హార్టీకల్చర్ అభివృద్ధి పై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రోత్సహిస్తున్నాం.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం సెప్టెంబర్ 23 2025

# సంపాదకీయం

## గేమ్ ఛేంజర్ గా జీఎస్టీ సంస్కరణ

పెద్ద నోట్ల రద్దు, కరోనా పీడ దినాలు.. ఇలా అనేక సందర్భాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన అలా ప్రసంగించిన ప్రతి సందర్భంలోనూ సంచలన విషయాలను పంచుకున్నారు. ఆ విషయాలన్నీ జాతిని జాగృతం చేసే దిశగా నడిచాయి. విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయి. తాజాగా నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసారి కూడా సంచలన విషయాలను పంచుకున్నారు.అమెరికా హెచ్ వన్ బీ వీసాల మీద తీసుకున్న నిర్ణయం.. ఓట్ చోరీ.. నేపాల్ దేశంలో ఆందోళనలు.. ఇన్ని పరిణామాల మధ్య నరేంద్ర మోడీ ఏదో ఒక కీలక విషయాన్ని వెల్లడిస్తారని.. సంచలన విషయాలను ప్రకటిస్తారని ప్రచారం జరిగింది. దానికి తగ్గట్టుగానే నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. సంచలన విషయాలను వెల్లడించారు.. ఇటీవల కాలంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారతదేశంలో కూడా నేపాల్ మాదిరిగానే జెడ్ జనరేషన్ ఉద్యమం వస్తుందని వ్యాఖ్యానించారు . ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని.. ఏ క్షణమైనా సరే మనదేశంలో పెను ప్రకంపనలు చోటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ మాటలు ఏ రాజకీయ నాయకుడు అన్నా పెద్దగా పట్టింపు ఉండేది కాదు. రాహుల్ గాంధీ ఈమాటలు అనడంతో సాధారణంగానే చర్చ మొదలైంది. దీనిపై బీజేపీ కూడా ఘాటుగానే స్పందించినప్పటికీ.. మోడీ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దేశంలో నవరాత్రి ఉత్సవాలు మొదలవుతున్నాయి. దాంతోపాటు జీఎస్టీ బచత్ ఉత్సవం కూడా మొదలవుతుంది. ఐదు శాతం, 18% జిఎస్టి స్లాబులు మాత్రమే అమల్లోకి వస్తాయి. దీంతో ప్రతి ఇంట్లో సంతోషం వెల్లి విరుస్తుంది. ఈ సంస్కరణ భారతదేశ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంది. ఆత్మనిర్భర్ దిశగా ఇది కీలకమైన ముందడుగు. గతంలో ప్రతి చోట రకరకాల పన్నులు విధించేవారు. ప్రజలను ఇబ్బందులు పెట్టేవారు. ప్రజలను గందరగోళం నుంచి బయటపడడానికి జీఎస్టీ అమల్లోకి వచ్చింది. వన్ నేషన్ వన్ టాక్స్ స్వప్నం సాకారం అయింది. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ఈ సంస్కరణలు తోడ్పడతాయి. ఫలితంగా పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని నెక్స్ట్ జెన్ జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతుందని" నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో రాహుల్ గాంధీ సమయం దొరికిన ప్రతి సందర్భంలోనూ జనరేషన్ జెడ్ తరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. వారిలో నేపాల్ తరహాలో ఉద్రేకాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మాత్రం అలాంటివి చేయకుండా ఈ జనరేషన్ కు జీఎస్టీ మార్పుల వల్ల లాభం జరుగుతుందని పేర్కొన్నారు. యువత వల్లే దేశం ఈ స్థాయిలో ఉందని.. వారి కోసం ఏమైనా చేస్తామని ప్రకటించారు. తద్వారా రాహుల్ గాంధీ ఆశలపై నీళ్లు చల్లారు నరేంద్ర మోడీ.జీఎస్టీ స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇకపై స్టాండర్డ్ , మెరిట్ పేరుతో జీఎస్టీలో రెండే శ్లాబులు ఉంటాయి. వాటిలో ఒకటి 5% కాగా రెండోది 18%.గుట్కా, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లపై మినహా మిగిలిన ఉత్పత్తులపై పన్ను మార్పులు అమల్లోకి వచ్చాయి. తలనూనెలు, కార్న్‌ఫ్లేక్స్, టీవీలు, వ్యక్తిగత ఆరోగ్య ఉత్పతులు వంటివాటిపై పన్ను తగ్గనుంది. రోటీ, పరోటాలపై జీఎస్టీ సున్నా. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. ఖరీదైన కార్లు, పొగాకు ఉత్పత్తులు-సిగరెట్లపై ప్రత్యేకంగా 40 శాతం స్లాబును ప్రతిపాదించారు. దాదాపుగా వ్యక్తిగత వస్తువులన్నింటికీ పన్ను తగ్గించడం ద్వారా దేశీయ వినిమయాన్ని పెంచి.. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత, ఆరోగ్య బీమా పథకాలపై జీఎస్టీ రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. అన్ని నిర్ణయాలనూ ఏకాభిప్రాయంతో తీసుకున్నామని, ఏ ఒక్క రాష్ట్రం వీటిని వ్యతిరేకించలేదని నిర్మలా సీతారామన్ తెలిపారు.సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. జీఎస్టీ రేట్లలో కొత్త మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రధానంగా ఇన్సూరెన్స్ రంగానికి జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అన్ని రకాల హెల్త్, లైఫ్, టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఈ క్రమంలో ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గుతుంది బీమా రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ తగ్గింపు పూర్తిస్థాయిలో అమలు కాకపోవచ్చనే అంచనాలూ లేకపోలేదు. రాష్ట్రాల ఆదాయాన్ని 14 శాతం పెంచి, రక్షించాలని జీఎస్టీ విధానాన్ని రూపొందించగా.. గత అయిదేళ్లలో రాష్ట్రాలు రూ.63,265 కోట్లు అదనంగా పొందాయని తెలిపింది. జీఎస్టీ ఆదాయం పెంచుకోవడం ద్వారా ప్రతి రూ.100 జీఎస్టీలో రాష్ట్రాలకు దాదాపు రూ.70.5 వస్తున్నట్లు వివరించింది. జీఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడు రాష్ట్రాలకు ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రాలు జీఎస్టీ పేరంగా నికర ఆదాయంతోనే ఉంటాయని ఎస్‌బీఐ రీసెర్చ్ అంచనా వేసింది. 9.5 శాతం నికర జీఎస్టీ రేటుతో అదనంగా రూ.52,000 కోట్ల ఆదాయం వస్తుందని, దీంట్లో రాష్ట్రాలకు, కేంద్రానికి రూ.26,000 కోట్ల చొప్పున వస్తుందని వివరించింది.

# డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దాం.మాజీ ఎంపీ టీజీ వెంకటేష్





కర్నూలు, సెప్టెంబర్ 22 (శ్రీచక్ర): డ్రగ్స్ రహిత భారతదేశం నిర్మాణమే లక్ష్యంగా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నమో మారథాన్ ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం నగరంలోని రాజవిహార్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తో పాటు భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కేశవ రామ్ చౌదరి, బిజెపి నాయకులు రామస్వామి, నగరూరు రాఘవేంద్ర ,డాక్టర్ వినుషారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దాం. డ్రగ్స్ లేని భారతదేశంను నిర్మిద్దాం ..అంటూ ప్ల కార్డులను ప్రదర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. చైనా, పాకిస్థాన్ వంటి దేశాలతో యుద్ధం చేయడం సులభమని, కానీ లక్షలాదిమంది ప్రాణాలను బలిగొంటున్న మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రకటించిన యుద్ధంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. ఆల్కహాల్, సిగరెట్ తాగితే ప్రాణా హాని ఉందని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న పరిస్థితుల్లో కొంతమంది యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడం దురదృష్టకరమన్నారు. చట్టసభల్లో చట్టాలు చేసే ప్రజా ప్రతినిధులు ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో తాము సిగరెట్టు, ఆల్కహాల్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని డిక్లరేషన్ తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ ఉద్యోగులను ఉద్యోగాల్లోకి తీసుకునేటప్పుడు కూడా వారితో ఇలాగే డిక్లరేషన్ తీసుకోవాలని సూచించారు. అప్పుడే వీటిని అరికట్టడం సాధ్యపడుతుందని తెలిపారు. సిగరెట్, ఆల్కహాల్, మాదక ద్రవ్యాల వినియోగం కు సంబంధించిన చట్టాలలో ఉన్న లోపాలను సరిదిద్ది ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తన పరిశ్రమల్లో 3000 మంది ఉద్యోగులకు నెలకు 1500 రూపాయలు చొప్పున ప్రతి నెల 45 లక్షల రూపాయలను నాన్ ఆల్కహాల్, నాన్ స్మోకింగ్ అలవెన్స్ గా చెల్లిస్తున్నామని చెప్పారు. అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆల్కహాల్ లేకుండా తమ హోటల్ మౌర్య ఇన్ ను నడుపుతున్నామని చెప్పారు. సమాజంలో అఖిల భారత విద్యార్థి పరిషత్, భారతీయ జనతా యువమోర్చా లో ఉన్నవారు మంచి వ్యక్తిత్వంతో ఉంటారని, వారు అలా ఉండటంతో పాటు చుట్టుపక్కల వారు కూడా చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా కృషి చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం ,అమ్మకాల సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించి వాటి నిరోధానికి కృషి చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కోరారు.

## జీఎస్టీ తగ్గింపు పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం,







ఎమ్మిగనూరు, సెప్టెంబర్,22 (శ్రీ చక్ర):-కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కమ్మ తోట రామకృష్ణ పరమహంస గారి ఆదేశాల మేరకుపట్టణంలోని సోమవారం బిజెపి జిల్లా కార్యదర్శి 21వ వార్డు కౌన్సిలర్ మరియు ఎమ్మిగనూరు మండలము టౌను ఇంచార్జ్ దయాసాగర్ అధ్యక్షతన పట్టణంలోని సోమప్ప సర్కిల్లో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నందవరం మండల నాయకులు ఆత్మ నిర్భార్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజు దేశాయ్, దయాసాగర్, లలిత్ జైన్ లు మాట్లాడుతూ దేశంలో మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ని భారీగా తగ్గించిందని దీని ద్వారా సుమారుగా 400 రకాల వస్తువులు జీఎస్టీ ద్వారా తగ్గడంతోనే సుమారుగా 400 రకాల వస్తువులు అతి తక్కువ ధరకు ఇచ్చారని దీనిపై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కర్నూలు జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు మాజీ టౌన్ అధ్యక్షులు లలిత్ జైన్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బిఎల్ నారాయణ, నందవరం మండల అధ్యక్షులు మఠం రాజశేఖర్ స్వామి, టౌన్ ప్రధాన కార్యదర్శి ఉప్పర చరణ్, ఎమ్మినూరు మండల ప్రధాన కార్యదర్శి కురువ బడేసాబ్,19వ వార్డ్ ఇన్చార్జ్ శిల్పి భాస్కర్, 32 వ వార్డు ఇన్చార్జ్ మల్లికార్జున చారి, మాజీ జిల్లా ఎస్సి/ఎస్టి సెల్ కన్వీనర్, 29 వ వార్డు ఇన్చార్జ్ గాజులసురేంద్ర, 27 వ వార్డు చేనేత గోపాల్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పద్మశాలి శివదాసు, 26 వార్డు ఇన్చార్జ్ శ్రీ చక్ర నాగరాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మాల లక్ష్మన్న, 17వ వార్డు ఇంచార్జ్ వడ్డే బజారి,మాజీ టౌన్ ఉపాధ్యక్షులు నాగరాజ్ యాదవ్, ఎమ్మిగనూరు మండల నాయకులు కోటికల్ రామాంజనేయులు, నందవరం మండలం నాయకులు మాజీ సర్పంచ్, ఎల్ ఎల్ సి కాలువ చైర్మన్ రామన్న గౌడ్, మాజీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు శివ, మైనార్టీ నాయకులు సుభాను, అజీదు, సోషల్ మీడియా కన్వీనర్ డానియల్,ఎమ్మిగనూరు టౌన్ కార్యదర్శి పద్మావతి,21 వార్డు మహిళా అధ్యక్షురాలు మాధవిలత పాల్గొన్నారు.

## అయ్యా సీఎం సారు మా అమ్మకు పెన్షన్ ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకోండి.. !,





ఎమ్మిగనూర్, సెప్టెంబర్, 22 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు మండల పరిధిలోని దైవందిన్నె గ్రామంలో సంకటి ప్రసన్న రాజు అనే 14 సంవత్సరాల ముక్కు పచ్చలారని బాలుడు అయ్యా సీఎం గారు మా అమ్మకు పెన్షన్ ఇచ్చి మమ్ములను ఆదుకోండని ధీనంగా అటు అధికార ప్రజా ప్రభుత్వాన్ని, ఇటు ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నాడు, ఓ వైపు సంవత్సరం క్రితం అనారోగ్యంతో తండ్రి మరణం ఓ వైపు అనారోగ్యం పాలై పక్షవాతంతో తల్లి మంచం మీద పడడంతో ఆస్తి పాస్తులు లేక చిన్న వయసులోనే చదువుసంధ్య మానేసి కేవలం తల్లి ఆరోగ్యం ఆలనాపాలన కోసం కూలీ నాలి చేస్తూ ఏన్నో హాస్పిటల్స్ లో చూపడం జరిగిందని ఏన్నో డబ్బులు ఖర్చు చేసిన ఫలితం లేదని చివరకు అప్పుల పాలు అయ్యామని బోరున వినిపించాడు.ఇక్కడ కనీసం కుటుంబ సభ్యుల, బంధువుల అండదండలు, సహయ, సహకారాలు కూడా లేక కుటుంబ భారాన్ని కూడా మోస్తూ నెట్టుకొస్తున్నాడు. కాబట్టి ధయచేసి మా అమ్మకు అనారోగ్య క్రింద వికలాంగుల పెన్షన్ ను మంజూరు చేసి నన్ని మా అమ్మను ఆదుకోండి అని సీఎం గారిని, ప్రభుత్వాధికారులను కోరడమైనది. మమ్మలను మా కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఉన్నతాధికారులను వేడుకుంటున్నాడు.

## దేవరగట్టు బన్ని ఉత్సవాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి,జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు , సెప్టెంబర్ 22 (శ్రీచక్ర): అక్టోబర్ 2 వ తేదీన జరిగే దేవరగట్టు బన్ని ఉత్సవాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో దేవరగట్టు లో దసరా పండుగ సందర్భంగా జరుపుకునే బన్ని ఉత్సవాల నిర్వహణపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెరణికి, నెరణికి తాండ,కొత్తపేట, దేవరగట్టు గ్రామాల ప్రజలు బన్ని ఉత్సవాన్ని ఎలాంటి సమస్యలు రాకుండా పండుగ లాగా జరుపుకోవాలని సూచించారు.. ఎవరూ గాయపడడం కానీ, ఇబ్బంది పడడం కానీ జరగకుండా సంతోషకరమైన వాతావరణంలో ఉత్సవం జరుపుకోవాలని కలెక్టర్ నాలుగు గ్రామాల తరఫు నుంచి హాజరైన సభ్యులకు సూచించారు..ఉత్సవ నిర్వహణకు ప్రభుత్వం తరఫు నుంచి వసతుల కల్పన తదితర అంశాలపై ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నెరణికి, దేవరగట్టు రోడ్ల కు సంబంధించి అవసరమైన చోట ప్యాచ్ వర్క్స్ చేయాలని పంచాయతీ రాజ్ శాఖ, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు..విద్యుత్ సరఫరా లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, జనరేటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రంగా ఉండేలా ఏర్పాట్లను చూసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. శాంతి, భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సత్వర వైద్యసేవలకై అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ కలిగిన 4 అంబులెన్సు లు, టెంపరరీగా 20 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు తగినంత మంది డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బందిని నియమించాలని, మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఎంహెచ్వో ను ఆదేశించారు. బన్నీ ఉత్సవ పర్యవేక్షణకు 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బన్ని ఉత్సవం రోజున అక్రమ మద్యం సరఫరా , మద్యం అమ్మకాలు జరగకుండా చూసుకోవాలని అబ్కారీ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. మైక్ సిస్టం, లైటింగ్ అరేంజ్మెంట్ తదితర ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, మీ ద్వారా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ అవసరమైన ప్రదేశాలలో బ్యారికేడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు.. ఇరుకుగా ఉన్న రోడ్డు పనులు సరి చేయాలని, రోడ్లు చిన్నగా ఉన్నందున లోపలికి వెళ్లేందుకు వీలుగా చిన్నగా ఉండే అగ్ని మాపక యంత్రాలు ఏర్పాటు చేయాలని, ఎక్సైజ్, పోలీస్ శాఖ సమన్వయంతో నాటు సారా, మద్యం నియంత్రించే చర్యలు తీసుకోవాలని సూచించారు. కర్రలకు రింగులు ఉన్న వాటిని ముందుగానే స్వాధీనం చేసుకోవాలని పోలీస్ శాఖ సిబ్బందిని ఆదేశించారు.పాత భవనాలను గుర్తించి, వాటి మీదకు ప్రజలు ఎక్కకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉత్సవం ప్రశాంతంగా జరిగేలా గ్రామస్థులు సహకరించాలని ఎస్పీ కోరారు. ఉత్సవం పర్యవేక్షణకు తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని, సీసీ కెమెరాల తో పాటు 10 డ్రోన్ లు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ వివరించారు.సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ గుడి దగ్గర ప్రత్యేకంగా బారికేడ్ చేయించాలని, మెట్ల పక్కన భక్తులు పడిపోకుండా తాళ్లు కట్టాలని అధికారులను కోరారు.


## కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి



కర్నూలు, సెప్టెంబర్ 22 (శ్రీచక్ర): కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు భవనాలను జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి పరిశీలించారు. సోమవారం నగరం లోని మారుతి మెగా సిటీ సమీపంలో ఉన్న ప్రతిభ స్కూల్, నన్నూరు టోల్ గేట్ సమీపంలో ఉన్న ఎస్.వి.ఈ.ఎస్ ఒకేషనల్ కాలేజీ భవన సముదాయాన్ని కలెక్టర్ పరిశీలించారు. హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు నేపథ్యంలో ప్రతిభ స్కూల్, ఎస్.వి.ఈ.ఎస్ ఒకేషనల్ కాలేజీ లో కలియ తిరిగి భవనాలను పరిశీలించారు. మ్యాపుల ద్వారా ఎన్ని భవనాలు ఉన్నాయి, విస్తీర్ణం ఎంత ఉందని చూశారు.. అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ పర్యటన లో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి,ఆయా మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

## శైలపుత్రి అలంకరణలో మంచాలమ్మ..

మంత్రాలయం, సెప్టెంబర్ 22,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో దసరా శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని మొదటి రోజు సోమవారం శ్రీ మంచాలమ్మను శైలపుత్రి అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు.ముందుగా ఆలయ అర్చకులు శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతి ఇచ్చారు. అనంతరం భక్తులు శైలపుత్రి అలంకరణలో మంచాలమ్మ దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు.



# అర్జీ దారులను పదే పదే తిప్పించుకోవద్దు

**చేయగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి**
**ప్రజల నుండి పాజిటివ్ స్పందన వచ్చేలా ప్రభుత్వ సేవలు అందించాలి**
**హాస్టల్స్, స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**






కర్నూలు, సెప్టెంబర్ 22 (శ్రీచక్ర): అర్జీ దారులను పది సార్లు తిప్పించుకోవద్దని, చేయగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంబంధం కాని సమస్యలు, చేయగలిగిన సమస్యల పరిష్కారం లో ఏ మాత్రం జాప్యం చేయకూడదని అధికారులను ఆదేశించారు.. ఎంతో దూరం నుండి వస్తారని, ఒక రోజు కూలీ వదులుకుని వచ్చే వారు ఉంటారు కాబట్టి అధికారులు సమస్యల పరిష్కారం లో శ్రద్ధ చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ కేసులు రీ ఓపెన్ అవుతున్నాయని, అర్జీ దారునితో వ్యక్తిగతంగా మాట్లాడితే సమస్య నాణ్యతగా పరిష్కారం అవుతుందని, రీ ఓపెన్ కాదని సూచించారు. ఎప్పటికప్పుడు వచ్చిన అర్జీలను వెంటనే ఓపెన్ చేసి చూడాలని, వచ్చిన అర్జీలను గడువు లోపు నాణ్యతతో పరిష్కరించి ఎండార్స్మెంట్ సంబంధిత అర్జీదారుడుకి అర్థమయ్యే రీతిలో వివరంగా చెప్పాలని సూచించారు. కింద స్థాయి అధికారులకు వదలిపెట్టకుండా, జిల్లా అధికారి స్వయంగా అర్జీ దారులతో మాట్లాడి విషయం వివరిస్తే కేసులు రీఓపెన్ అవ్వవు అని కలెక్టర్ తెలిపారు.వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించి జిల్లాలో ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ బాగోలేదని, ఇందులో పురోగతి తీసుకొని రావాలన్నారు.. ప్రజలు సంతృప్తి చెందే విధంగా సర్వీస్ లు బాగా ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎక్కడైనా ఏదైనా ఫిర్యాదులు వస్తే వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎంఓ, డిప్యూటీ సీఎం, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి నుండి వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలన్నారు. పాఠశాలలో, వసతి గృహాలలో, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం నాణ్యతతో పెట్టాలన్నారు.. ఏఎన్ఎమ్ లు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడం లాంటివి పక్కాగా జరగాలన్నారు..వసతి గృహాల డోర్లకి మెష్ లు వేయించాలన్నారు. టాయిలెట్స్ ఏమైనా మరమ్మతులు ఉంటే అందుకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ వసతి గృహాల అధికారులను ఆదేశించారు. వసతి గృహాల వద్ద ముళ్ళ పొదలు లేకుండా క్లీన్ చేయించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు.. వసతి గృహాల బయట లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలతో బట్టలు ఉతికించకూడదని, వాషింగ్ మెషీన్ లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు..భోజనం నాణ్యతతో లేదు అనే ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలన్నారు.. శుభ్రం చేసిన తేదీని కూడా సంబంధిత ట్యాంక్ వద్ద బోర్డు లలో రాయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ మెయింటైన్ చేయాలన్నారు. మందులు, పరీక్షలు ఆసుపత్రిలోనే చేయాలని, బయటికి పంపించకూడదన్నారు.. తాగు నీటికి క్లోరినేషన్ పరీక్షలు చేయించాలని, త్రాగునీటి పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. త్రాగునీటి పైపులైన్ లు గ్రామాల్లో ఏ విధంగా ఉన్నాయి, నీరు కలుషితం అవుతోందా అని వెరిఫై చేసుకోవాలన్నారు. మండల స్పెషల్ అధికారులు గ్రామాలను సందర్శించినప్పుడు అక్కడ ఉన్నటువంటి సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలి అనేదానిపైన రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పథకం కింద ఆర్డబ్ల్యూఎస్ వారు టాయిలెట్ కాంప్లెక్స్ లు నిర్మిస్తున్నారన్నారు.. డిఎంహెచ్ఓ, బీసీ, సోషల్ వెల్ఫేర్, టూరిజం, కార్పొరేషన్ తదితర శాఖలు శానిటరీ కాంప్లెక్స్ లు అవసరం అయితే శుక్రవారం నాటికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు ఇంటర్ డిపార్ట్మెంట్ సమస్యలు లేకుండా కోఆర్డినేషన్ తో పరిష్కరించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు తక్షణ సహాయం అందించడానికి వన్ స్టాప్ సెంటర్ అందుబాటులో ఉంటుంది : జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, సెప్టెంబర్ 22 (శ్రీచక్ర): ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు తక్షణ సహాయం అందించడానికి వన్ స్టాప్ సెంటర్ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పథకం వన్ స్టాప్ సెంటర్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వన్ స్టాప్ సెంటర్ – మిషన్ శక్తి ద్వారా గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, మహిళల అక్రమ రవాణా, బాలికలపై లైంగిక వేధింపులు, కిడ్నాప్‌లు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు వంటి సందర్భాల్లో బాధిత మహిళలకు చట్టపరమైన, వైద్య, మానసిక, సలహా మరియు పునరావాస సహాయం అందజేయబడుతుందన్నారు.. మహిళలు, బాలికలు తక్షణ సహాయం కోసం స్థానిక వన్ స్టాప్ సెంటర్‌ను సంప్రదించవచ్చునన్నారు. వన్ స్టాప్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని, బాధిత మహిళలు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి సహాయం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.విజయ, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ విజయ లక్ష్మి, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ పి.మేరీ స్వర్ణలత, జోష్ణనా తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంలో మహిళలు ఆరోగ్యమే కుటుంబ సంరక్షణ, టిడిపి నాయకులు నవాజ్ వెల్లడి,




ఎమ్మిగనూరు,సెప్టెంబర్,22( శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలోని క్యాబుల కాలనీలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వస్థనారి స్వశక్త పరివారు అభియాన్ కార్యక్రమం లో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నవాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు ఎన్నో రంగాల్లో రాణించి కుటుంబంలో మహిళలు ఆరోగ్యమే కుటుంబ సమృద్ధి దేయమని తెలిపారు.మీకున్న ఆరోగ్య సమస్యలు అన్ని రకాల పరీక్షలు చేయించుకొని పరిష్కారం చేసుకోవాలని మహిళలకు సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబంఆరోగ్యంగాఉంటుందనితెలియచేశారు.కార్యక్రమంలో డాక్టర్ జాన్వి మరియు ఎంపీ హెచ్ ఇ ఓ.విజయ కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నగరపాలకలో చంటిబిడ్డల తల్లులకు ప్రత్యేక గది

### ప్రారంభించిన కమిషనర్ పి.విశ్వనాథ్ కొన్ని ఏళ్ళ సమస్యకు పరిష్కారం



కర్నూలు, సెప్టెంబర్ 22 (శ్రీచక్ర): కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయానికి ప్రతిరోజూ తమ పనుల కోసం వచ్చే చంటి బిడ్డల తల్లులు, ఎక్కువసేపు క్యూలైన్‌లలో వేచి ఉండే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. శిశువులకు పాలు పట్టించుకునే ప్రత్యేక సదుపాయం లేకపోవడంతో ఇన్నేళ్లుగా ఇబ్బంది పడ్డారు. ఈ సమస్య నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ దృష్టికి వెళ్ళగా, వెంటనే ప్రత్యేకంగా స్తన్యపాన గది ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తల్లులకు సౌకర్యవంతంగా ఉండేలా ఫర్నిచర్, ఫ్లోరింగ్, కర్టెన్లు, ఫ్యాన్ వంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు చేసి, సోమవారం ఆ గదిని ఆయన స్వయంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శువుల ఆరోగ్యమే భవిష్యత్ సమాజానికి పునాది, తల్లులు ఎటువంటి ఇబ్బంది లేకుండా, తమ బిడ్డలకు పాలు పట్టించుకునే సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్వో స్వర్ణలత, డీఈఈ గిరిరాజ్, ఏఈ ఖాసిం వలి తదితర అధికారులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, సెప్టెంబర్ 22 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని మెడికల్ ఏజెన్సీలో పని చేస్తున్నాను. ట్రైన్ లో వెళ్తుంటే బిసి వేల్ఫేర్ సాంఘిక సంక్షే శాఖ అధికారులతో నాకు పరిచయాలు ఉన్నాయని చెప్పి నమ్మించి , ఎదైనా బిసి గురుకుల కళాశాలలో క్లర్క్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన సుధాకర్ రూ. 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, దేవనగర్ కు చెందిన ఎమ్. కృష్ణుడు ఫిర్యాదు చేశారు.మా బాబు కి ఒక స్కూల్ లో కాలం చెల్లిన పుస్తకాలు ఇవ్వడంతో కర్నూలు కలెక్టరేట్ లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, ఆ స్కూల్ కరెస్పాండెంట్ భర్త స్కూల్ కు వెళ్ళిన నా కుమారుడుని కొట్టాడని వారి పై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని కర్నూలు, దిన్నెదేవరపాడు గ్రామానికి చెందిన రవితేజ ఫిర్యాదు చేశారు. పోతి రెడ్డి అనే వ్యక్తి కాల్ మనీ పేరుతో అధిక వడ్డీలతో నా భర్త రఘుపతి రెడ్డి ని ఇబ్బందులకు గురి చేశాడు. అప్పుల భాదలు భరించలేక నా భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంకా ఆస్తులు రాసి ఇవ్వాలంటూ మరల మా కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు తాలుకా , పసుపుల గ్రామం కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. స్నేహితుల ద్వారా పరిచయమైన విజేత సౌధాయ్ అనే మహిళ హైదరాబాద్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 1 లక్ష 85 వేలు ఆన్ లైన్ పేమెంట్ చేయించుకుని మోసం చేసిందని జోహారాపురం , ఇందిరమ్మ కాలనీకి చెందిన జాదవ్ మనీ భాగ్య తేజ ఫిర్యాదు చేశారు. కర్నూలు, బాలజీనాగర్ లో ఉండే రామకృష్ణయాదవ్ నా యొక్క రెండు ప్లాట్ ల ను ఆక్రమించుకుని షెడ్లు వేసి గుంటూరుకు చెందిన వ్యక్తి కి అద్దెకి ఇచ్చాడని న్యాయం చేయాలని కర్నూలు బాలజీ నగర్ కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. ఆదోని , బార్ పేటకు చెందిన సోనీ అనే మహిళ పొదుపు లక్ష్మీ గ్రూప్ ల నుండి రూ. 70 లక్షలు తీసుకోని మోసం చేసి పరారీలో ఉన్నదని, అంబికా, రఫియా, సౌమ్య, వనీత, బందేనవాజ్, జగదీప్ తదితర పొదుపు గ్రూపులలోని మొత్తం డబ్బులు సోనీ తీసుకొని వెళ్ళి పోయిందని వాటిని ఇప్పించి న్యాయం చేయాలని ఆదోని, పింజరిగేరికి చెందిన పొదుపు గ్రూపుల మహిళలు సంధ్యకుమారి, మస్తాన్ బి, రంజాన్బీ, మెహరున్ బీలు ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , సిఐ లు పాల్గొన్నారు.

## వారసత్వం భూములకు పట్టాలు ఇవ్వాలి: మంచాల గ్రామ రైతులు మొర



మంత్రాలయం , సెప్టెంబర్ 22, (శ్రీచక్ర) :వారసత్వం భూములకు పట్టాదారు పాస్ బుక్ లు ఇవ్వాలని స్థానిక రైతులు కమ్మాటి రాగన్న ,గణికంటి రఘు, ఆకారపు వీరయ్య శెట్టి మేకల నరసింహులు , భీమేష్ , పేగులు తిమ్మయ్య లు తహశీల్దార్ రమాదేవికి కు మొర పెట్టుకున్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సుమారు 30 మంది రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు కామాటి రాఘన్న, గనేకంటి సున్నం రఘు లు మాట్లాడుతూ కొందరి రెవెన్యూ అధికారుల నిర్వాకం వల్ల అనుభవంలో ఉన్న భూములకు ఇంత వరకు పాస్ బుక్ లు ఇవ్వడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు.మా పెద్దల కాలం నుంచి ఇప్పటికీ సంబంధించిన భూములను మేమే సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. మావి ఇనాం భూములు కాదని మా పెద్దలు ఎవరికీ వ్రాసి ఇవ్వలేదని అలాంటి రుజువులు ఉంటే చూపాలని లేని పక్షంలో వదలాలని సూచించారు. 1967లో రైతులైన మా పెద్దలకు 1500 రూపాయల డాక్యుమెంట్ ద్వారా భూములను కొనుగోలు చేశారని అప్పటినుండి ఇప్పటివరకు వారసత్వరీత్యా సాగు చేసుకుంటూ వ్యవసాయం పొందుతూ భూమికి సంబంధించిన పన్నులు కడుతున్నామన్నారు. 2006 సంవత్సరంలో మాకు తెలియకుండా అప్పటి తహశీల్దార్ భాగ్యరేఖ మమ్మల్ని విచారించకుండా మా భూములను శ్రీ రాఘవేంద్ర స్వామి భూముల గా పట్టాదారు పాస్ బుక్ లు ఇచ్చారని రైతులు ఆరోపించారు. అప్పటినుంచి ఇప్పటివరకు పోరాడుతున్నామని మాకు ఎలాంటి న్యాయం జరగలేదని రైతులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోయ మేకల వెంకటేష్ మాజీ ఎంపిటిసి వీరేష్, పేగుల తిమ్మయ్య, మాజీ డీలర్ గనేకంటి సున్నం రాఘు, గురురాజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత: నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్



కర్నూలు, సెప్టెంబర్ 22 (శ్రీచక్ర): నగర ప్రజలు తెలుపుతున్న సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇచ్చి, నిర్దేశిత గడువులోపు అర్జీలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి తొలిసారి 54 ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు రైల్వే స్టేషన్ లో నాకా బంది నిర్వహించిన కర్నూలు పోలీసులు

## ఉల్లి రైతుల వేదన తీర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు -మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి



మంత్రాలయం , సెప్టెంబర్ 22,(శ్రీచక్ర) : ఉల్లి సాగు చేసిన రైతులకు హెక్టారుకు రూ .50 వేలు పరిహారం ఇస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షణీయం అని మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాల్లపల్లి గ్రామంలో ఉల్లి రైతులకు కూటమి ప్రభుత్వం హెక్టారుకు రూ. 50 వేలు .ప్రకటించిన సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు ఉల్లి రైతులతో కలిసి సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు పాలన లో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టార్‌కు రూ. 50వేలు అందించడం జరుగుతుందని, దళారులకు సంబంధం లేకుండా పంటను ఎవరికైనా అమ్ముకోవచ్చన్నారు. రాష్ట్రంలో కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో భారీగా ఉల్లి సాగు జరిగింది. రైతులు హెక్టార్‌కు రూ. 85,000 నుంచి రూ. 1.23 లక్షల వరకు పెట్టుబడి పెట్టినా గిట్టుబాటు ధరలు రావడం లేదని దానిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 100కోట్లు వెచ్చించి రైతులను ఆదుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాల్ రెడ్డి ,పెద్దకడబుర్ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న ,మాజీ జెడ్పీటిసి లక్ష్మయ్య, జిల్లా కబడ్డీ చైర్మన్ చావిడి వెంకటేష్, కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మయ్య,పవన్ కుమార్,వగురుర్ గోపాల్,వీరేష్,వేమిరెడ్డి,సౌలాహల్లి శివరాముడు,మరియు కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20 వ విడత పీఎం కిసాన్ డబ్బులు జమ కాలేదంటూ అన్నదాతల ఆందోళన,







ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 22 (శ్రీ చక్ర):- పెద్దకడుబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో చాలామంది రైతులకు పిఎం కిసాన్ డబ్బులు 20 వ విడత కింద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 20వ విడత నిధులను విడుదల చేసిన కూడా ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చాలా మంది రైతులకు పిఎం కిసాన్ డబ్బులు 2000 రూపాయలు అకౌంట్లో ఇప్పటికి అందలేదని అన్నదాతలు వాపోతున్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయ శాఖ అధికారి సుచరితను వివరణ కోరగా మండలంలోని చాలామంది గ్రామీణ ప్రాంత రైతులకు పిఎం కిసాన్ డబ్బులు 20వ విడత 2000 రూపాయలు జమ కాలేదంటూ చాలామంది ఫిర్యాదు చేశారు.దీనికి కేంద్ర ప్రభుత్వం నుండి పిఎం కిసాన్ ఆప్షన్ ను విడుదల చేస్తే తప్ప మేము ఏమి చేయలేమని, ఎందుకంటే అది ఆప్షన్ ఓపెన్ చేస్తే అన్నదాతలకు పిఎం కిషన్ 2000 రూపాయలు డబ్బులు ఎందుకు జమ కాలేదో స్పష్టంగా అర్థం అవుతుందని తెలిపారు.

## శ్రీ మఠంలో దసరా ఉత్సవాలు



మంత్రాలయం , సెప్టెంబర్ 22, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో సోమవారం ఘటస్థాపన పూజల్లో భాగంగా దసరా ఉత్సవాలు సందర్భంగా, శరన్నవరాత్రులు పురస్కరించుకుని మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు ప్రత్యేక పూజలు ప్రారంభించారు. సోమవారం రాఘవేంద్రస్వామి పూజ మందిరంలో పీఠాధిపతులు వెండి ప్రమిదలకు విశేష పూజలు నిర్వహించారు. వేద పాఠశాల పండితులు , వేద విద్యార్థులు దుర్గా దేవి మంత్రాలను జపించారు. గ్రామ దేవత మంచాలమ్మకు విశేష పూజలు నిర్వహించి , మంగళహారతి ఇచ్చారు. అనంతరం భక్తులకు ఫల మంత్రాలక్షిలు ఇచ్చి ఆశీర్వదించారు. విజయదశమి పండుగ సందర్భంగా దేశ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

### ఎవరైనా నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్





కర్నూలు, సెప్టెంబర్ 22 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీలు, నాకా బంది నిర్వహించాలని కర్నూలు పోలీసులకు సోమవారం ఆదేశాలు జారీ చేశారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ఈ తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. సోమవారం కర్నూల్ రైల్వే స్టేషన్, కర్నూల్ ఆర్టీసీ బస్టాండ్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు.ఆంధ్ర -ఒరిస్సా బార్డర్ నుండి డ్రగ్స్, మాదకద్రవ్యాలు అక్రమంగా రవాణా జరుగుతుందని సమాచారం రావడంతో ఈ తనిఖీలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు. మాదక ద్రవ్యాల పై ఈగల్ టీం, కర్నూల్ పోలీసులు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టీం టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అందించాలన్నారు.దేవీ నవరాత్రులు ప్రారంభమైనందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా అందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు.ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే ప్రజలు పోలీసుల కు సమాచారం అందించి సహకరించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.కొందరు వ్యక్తులు ప్రయాణికుల చాటున ఎటువంటి అనుమానం రాకుండా రైళ్ల లలో డ్రగ్స్ , గంజాయి వంటి అక్రమ రవాణా పాల్పడుతుంటారన్నారు. కర్నూల్ పోలీసులు, జి ఆర్ పి పోలీసులు , డాగ్ స్క్వాడ్ , బాంబ్ స్క్వాడ్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులతో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కర్నూల్ నుండి నంద్యాల కు వెళ్తున్న రైలులో (77209) తనిఖీలు నిర్వహించారు. రైల్వే స్టేషన్ లోని పార్సిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పార్సిల్ కార్యాలయంలో పార్సిల్స్ అనుమానాస్పదంగా ఉన్నా , నెలల తరబడి ఎక్కువ రోజులు పార్సిల్స్ డెలివరీ కాకుండా ఉన్నట్లయితే అటువంటి సమాచారాన్ని కర్నూలు పోలీసులకు అందించాలని రైల్వే పార్సిల్ కార్యాలయం సిబ్బందికి కర్నూలు డిఎస్పి గారు తెలియజేశారు. ఈ తనిఖీలలో కర్నూల్ డిఎస్పి గారితో పాటు కర్నూల్ టూ టౌన్ సీఐ నాగరాజారావు, కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమసింహా, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్, కర్నూలు నాల్గవ పట్టణ ఎస్సై రామ మునయ్య, స్పెషల్ పార్టీ పోలీసులు, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీం, జిఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా గవి గట్టు మల్లికార్జున





పెద్దకడబూరు, సెప్టెంబర్ 22, ( శ్రీ చక్ర ) : పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామానికి చెందిన టిడిపి మండల అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున నియమితులయ్యారు. సోమవారం టిడిపి అధిష్టానం ఉత్తర్వులను నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డికి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గవి గట్టు మల్లికార్జున మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులైన మా తాతగారు గవి గట్టు నరసయ్య దాదాపు 43 మా సంవత్సరాలుగా టిడిపి పార్టీలో ఉంటూ గ్రామ సర్పంచ్ గా, మా పిన్ని అయిన గవి గట్టు శారదమ్మ ఎంపీపీగా, నా తండ్రి అయిన గవిగట్టు ఈరన్న మండల అధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీకి సేవలు అందించారన్నారు. ప్రస్తుతం గవ్గెట్టు ఈరన్న కుమారుడైన నాకు మా కుటుంబం పై ఉన్న నమ్మకంతో పార్టీ అధిష్టానం, దివంగత ఎమ్మెల్యే బివి మోహన్ రెడ్డి కుమారుడైన బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కు, దివంగత టిడిపి సీనియర్ నాయకులు మాధవరం రామ్ రెడ్డి తనయుడు మరియు మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ ఎ.న్ రాఘవేంద్ర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డి,మండల టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నా తండ్రి అయిన మాజీ మండల అధ్యక్షుడు గవి గట్టు ఈరన్నతో పాటు నేను మా కుటుంబ సభ్యులు కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రతి ఒక్కరికి పార్టీ తరఫున న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే. అంజనేయ,యోహాన్,పాడేగల్లు అయ్యప్ప,కృష్ణ, హనుమంతు,బంగారి,మల్లేష్,వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో కాంస్య పథకం సాధించిన పసుపులేటి.నిహాల్ మనోహర్...,నిహాల్ మనోహర్ కు అభినందనలు వెల్లువ..,





కోట సెప్టెంబర్ 22 (శ్రీచక్ర): నెల్లూరు సోమిశెట్టి కళ్యాణమండపంలో నిర్వహించిన కెనీ షిటో ర్యు జాతీయ స్థాయి కరాటే పోటిల్లో కోట మండలంలోని శ్రీప్రగతి విద్యా నికేతన్ పాఠశాలలో నాల్గవ తరగతి చదువుచున్న విద్యార్థి పసుపులేటి నిహాల్ మనోహర్ పాల్గొని కాంస్య పథకం సాధించడం జరిగింది.నిహాల్ మనోహర్ కరాటే లోనే కాకుండా అర్చరీలో సైతం జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడం గమనార్హం.ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ పసుపులేటి.కిషోర్ విద్యార్థి నిహాల్ మనోహర్,కరాటే మాస్టర్ హరిబాబు లను అభినందించారు. అదేవిదంగా విద్యార్థులకు మానసిక దృఢత్వంతో పాటు శారీరక దృఢత్వం కూడా అవసరమని తెలియజేశారు. అందులోభాగంగానే శ్రీ ప్రగతి విద్యా సంస్థల్లో విద్యతో పాటు క్రీడలు,మార్షల్ ఆర్ట్స్ కు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు.

## హసన్ బాధ లో సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్.వైద్య సేవలు వినియోగించి కోవాలి ఆటో ద్వారా ప్రచారం. గ్రామంలో అవగాహన అనంతరం ర్యాలీ




రామచంద్రపురం, సెప్టెంబర్ 22( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదినాన్నీ పురస్కరించుకొని సేవా పక్షోత్సవాలలో భాగంగా గ్రామ ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ వద్ద నిర్వహించనున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరంలో ప్రతీ ఒక్కరూ ముఖ్యంగా మహిళలు పాల్గొనాలని అవగాహన కల్పిస్తూ ఆటో కేన్వాసింగ్ చేసస్తూ ర్యాలీ నిర్వహించారు.సోమవవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ జరుగు వైద్య శిబిరంలో బీపీ షుగర్,వంటి రక్త పరీక్షలతో పాటు,నోటి కేన్సర్,రొమ్ము, గర్భాశయ కేన్సర్ పరీక్షలు, వయోవృద్ధులు కౌమాల బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వబడునవి కావున ప్రతీ ఒక్కరూ ఈ సదావకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సర్పంచ్ గ్రామస్థులను కోరారు.అనంతరం మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆకేటి శ్రీ కృష్ణ, ఆరోగ్య సిబ్బంది, మహిళలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ పేరు మీద మృత్యుంజయ హోమం







శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22(శ్రీచక్ర): ప్రధానమంత్రి వర్యులు "నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవ" వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని చెన్నై రోడ్డు నందు శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో హోమం నిర్వహించారు.మహిళా మోర్చా నాయకురాలు ప్రజ్ఞశ్రీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేరు మీద నిర్వహించిన మహా మృతుంజయ హోమంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొని,మొక్కలు నాటడం జరిగినది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## తిరుమల పరకామణి వివాదంపై సీబీఐ విచారణ కోరిన తిరుపతి ఎంపీ గురుమూర్తి

తిరుపతి,సెప్టెంబర్ 22(శ్రీచక్ర):తిరుమల పరకామణి అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది భక్తుల విశ్వాసం దెబ్బతింటోందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశం సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి,భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వేర్వేరుగా లేఖలు రాశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆధారాలు లేకుండా పరకామణిలో దొంగతనం, దుర్వినియోగం జరిగిందని రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తోందని తన లేఖలో పేర్కొన్నారు. తిరుమల పరకామణి కేవలం నిధుల సమాహారం కాదని,ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని స్పష్టం చేశారు. ఇలాంటి పవిత్రమైన స్థలాన్ని రాజకీయాల కోసం వాడుకోవడం భక్తుల విశ్వాసాలను దెబ్బతీస్తుందని, వారి నమ్మకం సడలిపోయేలా చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగం మత సామరస్యాన్ని, మతపరమైన సంస్థల పవిత్రతను కాపాడాలని స్పష్టం చేస్తోందని గుర్తు చేసిన ఎంపీ, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు.రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి మతాన్ని వాడుకోవడం సమాజంలో ఉద్రిక్తతలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో నిజానిజాలను వెలుగులోకి తేవడానికి, భక్తుల విశ్వాసాన్ని కాపాడడం కేవలం సీబీఐ విచారణ ద్వారానే సాధ్యమని ఎంపీ గురుమూర్తి తెలిపారు. స్వతంత్ర సీబీఐ దర్యాప్తు ద్వారా తప్పుడు ఆరోపణలకు తెరపడుతుందని, తిరుమల పవిత్రత కాపాడబడుతుందని, కోట్లాది భక్తుల విశ్వాసం బలపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పవిత్రమైన తిరుమల ఆలయం ఎప్పటికీ రాజకీయాల నుండి దూరంగా ఉండాలని, కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు చేశారు.

## మొక్కలు నాటిన బిజెపి శ్రేణులు






రామచంద్రపురం, సెప్టెంబర్ 22( శ్రీచక్ర)ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు పురస్కరించుకుని చేపట్టిన సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం శివాలయం ఎదురుగా ఉన్న మునిసిపల్ పార్క్ లో (మా కా నామ్ పే ఏక్ పేడ్) బిజెపి శ్రేణులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు ఆద్వర్యంలో నిర్వహించగాపట్టణపూర్వఅధ్యక్షులుకేశవరాఘవేంద్రరావు,రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు గానాల కళ్యాణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు,రాష్ట్ర స్వచ్ఛ్ భారత్ కన్వీనర్ సలాది సతీష్ నాయిడు, పట్టణ ఉపాధ్యక్షులుకులపాకులవెంకటరమణ,కుప్పెలసూర్యనారాయణ, టౌన్ జనరల్ సెక్రటరీ మాధవభట్ల కృష్ణమూర్తి, బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు బాలత్రిపుర సుందరి దేవిగా తొలి రోజు దర్శనం





దసరా మహోత్సవ సందర్భంగా ద్రాక్షా రామ శ్రీ మాణిక్యాంబ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

కాజులూరు, సెప్టెంబర్ 22( శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగాప్రారంభమయ్యాయి . సోమవారం వేకువజామున నుండి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాల వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి ఈరోజు అమ్మవారు శ్రీ బాల త్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా చోట్ల అమ్మవారి ఆలయల వద్ద అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. శరన్నవరాత్రి పురస్కరించుకుని ప్రత్యేకంగా భవాని మాలలు ధరించి అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పాలతతో అభిషేకాలు చేశారు. అమ్మవారి దర్శనం చేసుకొని అమ్మవారి ఆశీస్సులు తమకు కలుగజేయాలని కోరుకున్నారు .రామచంద్ర పురం పట్టణం శివాలయం పార్కు వద్ద, కనకదుర్గమ్మ అమ్మవారు శరన్న వరాత్రుల్లో తొలి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కాజులూరు మండలం కోలంకలో శ్రీ బాలా త్రిపురసుం దరిదేవి అలంకారంలో దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.

## వ్యూహం మారుస్తున్న చంద్రబాబు

గుంటూరు, సెప్టెంబర్ 22, శాసనమండలి సభ్యుల విషయంలో టీడీపీ ఇక ఎక్కువ కాలం వెయిట్ చేసే అవకాశం కనిపించడం లేదు. 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పది మందికి పైగానే వైసీపీ ఎమ్మెల్సీలు పార్టీకి రాజీనామా చేశారు. అయితే శాసనమండలి ఛైర్మన్ వారి రాజీనామాలను ఆమోదించలేదు. దీంతో శాసనమండలిలో కూటమి కంటే వైసీపీ బలం ఎక్కువగా ఉండటంతో వాయిస్ రెయిజ్ చేస్తుంది. శాసనమండలిని స్థంభింప చేస్తుంది. శాసనసభకు గైర్హాజరవుతున్న వైసీపీ ఎమ్మెల్యేలు, శాసనమండలి విషయానికి వచ్చే సరికి సభకు హాజరై అధికార పార్టీని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజీనామాలు ఆమోదం పొందితే తిరిగి ఎన్నికయ్యేది కూటమి పార్టీలకు చెందిన వారే. దాదాపు పదిహేను నెలల పాటు శాసనమండలి ఛైర్మన్ ఎమ్మెల్సీల రాజీనామాలను ఆమోదిస్తారని కూటమి పార్టీలు భావించాయి. కానీ ఛైర్మన్ నిర్ణయం కావడంతో రాజీనామాలపై ఏం చేయలేని పరిస్థితి. ఇప్పటికి మండలిలో వైసీపీకి సభ్యుల బలం ఎక్కువగా ఉంది. బిల్లుల విషయంలో ఇప్పటి వరకూ ఇబ్బందులు కలగకపోయినా.. వాదనలు, విమర్శల విషయంలో వారిదే పై చేయి అవుతుంది. మండలి సమావేశాలు వాయిదా పడుతున్నాయి.

# అట్టహాసంగా ఏపీ ఇంటర్ డిస్టిక్ మోడరన్ పెంటథలాన్ బయాథలాన్ ఛాంపియన్షిప్ పోటీలు

రామచంద్రపురం, సెప్టెంబర్ 22( శ్రీచక్ర)కాకినాడ జిల్లాకాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ గ్రౌండ్ నందు ఏపీ ఇంటర్ డిస్టిక్ మోడరన్ పెంటాథలాన్ బయాథలాన్ ఛాంపియన్ షిప్ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోడరన్ పెంటాథలాన్ రాష్ట్ర చైర్మన్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా డి.ఎస్.డి.ఓ శ్రీనివాస్ కుమార్ పాల్గొని క్రీడలను జండా ఊపి ప్రారంభించారు ఈ ఛాంపియన్ షిప్ లో ఉమ్మడి 13 జిల్లాల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. స్టేట్ కార్యదర్శి కె.కృష్ణ ప్లేయర్స్ ను సెలెక్ట్ చేయడం జరిగింది. సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ మదరం పెంటతలన్ అనేది ఒలింపిక్ గేమ్ అని ఈ క్రీడ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని దీనిని స్టేట్ గవర్నమెంట్ కూడా గుర్తించి సాప్ లో భాగస్వామ్యం చేయడం జరిగిందని అన్నారు ఈ క్రీడలలో పాల్గొనే ప్లేయర్స్ చాలా దృఢంగా తయారవుతారని ఇక్కడ జరిగే ఈవెంట్లో మెడల్స్ సాధించినవారు త్వరలో ఇండోర్లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని, అలాగే జాతీయస్థాయిలో మెడల్స్ పొందిన ప్లేయర్స్ డిసెంబర్ నెలలో సౌత్ ఆఫ్రికాలో జరిగే అంతర్జాతీయ క్రీడాలో పాల్గొంటారని అన్నారు.





డి.ఎస్.డి.ఓ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ గేమ్ ఈ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతిఒక్క ప్లేయర్ ఉపయోగించుకుని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని డా. చప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏంతో చక్కగా ఈ గేమ్ నిర్వహిస్తున్నారని అన్నారు. గౌరవ అధ్యక్షులు ఆర్ హరిబాబు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతిఒక్కరికి ఈ క్రీడ చాలా ఉపయోగపడుతుందని అలాగే ఈ క్రీడాలో చాలా సులభంగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని గ్రామీణ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.ఎస్.ఎస్ కుమారి, జిల్లా కోచ్ కట్టా జగన్ మోహన్ కిషోర్, అలయన్స్ సౌత్ మల్టీపుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాస్, ఏ.వి.వి సత్యనారాయణ డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీస్,జి. శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్, వి. మాచరరావు డిస్ట్రిక్ట్ పి.ఇ. టి అసోసియేషన్ సెక్రటరీ, కె. శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ, బి. ఎన్. వి. ఎస్. ఎస్ ప్రసాద్, వనుం ఉపేంద్రనాథ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం ఉపసిఎంల దృష్టికి గొల్లపాలెం- కుయ్యేరు రహదారి దుస్థితి

### పవన్ కళ్యాణ్ నికలిసిన మాజీమంత్రి చిక్కాల 21సంవత్సరాల నాటి రహదారే నేటికీ శరణ్యం




కాజులూరు, సెప్టెంబర్ 22(శ్రీచక్ర)మండల కేంద్రమైన కాజులూరుకి ప్రధాన రహదారి అయిన గొల్లపాలెం -కుయ్యేరు రహదారి దుస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు తీసుకువెళ్లారు. ఈ మేరకు సోమవారం ఆయన అమరావతిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి స్వయంగా కలిసినట్లు మాజీ మంత్రి చిక్కాల ఆంధ్రప్రభ తెలియజేశారు. ఈ రహదారిపై గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న ఇక్కడ పరిణామాలపై ముచ్చటించారు.ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఒక వినతిపత్రాన్ని సైతం పంపించడం జరిగింది.అలాగే అదే వినతిపత్రాన్ని పవన్ కళ్యాణ్ కు చిక్కాల అందజేశారు. న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ కింద మంజూరు చేసిన ఆర్ అండ్ బి గొల్లపాలెం-కుయ్యేరు రోడ్డును వెంటనే పూర్తి చేయాలని అభ్యర్థనలో పేర్కొన్నారు.దాదాపు నాలుగు సంవత్సరాలుగా ఈరహదారికి సంబంధించి పెండింగ్లో ఉన్న సమస్యను చిక్కాల వినయంగా మీ దృష్టికి తీసుకువస్తున్నానని పేర్కొన్నారు.దురదృష్టవశాత్తు, ఈరహదారి నిర్మాణంపై పదే పదే హామీ ఇచ్చిన తర్వాత కూడా, పని ఇంకా పూర్తి కాలేదని రహదారి పూర్తిగా దెబ్బతిని ఉపయోగించలేని స్థితిలో ఉందని పేర్కొన్నారు. ఈ రోడ్డు అనేక గ్రామాలను కలుపుతూ, మండల ప్రధాన కార్యాలయ రహదారిగా పనిచేస్తున్నందున ఇది కీలకమైన జీవనాడి కావడంతో కానీ ప్రస్తుతం పరిస్థితి భయంకరంగా అసురక్షితంగా ఉందని, పాఠశాలకు వెళ్లే పిల్లలు, రైతులు, రోగులు , రోజువారీ ప్రయాణికులు సహా ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు .నిత్యావసర వస్తువుల రవాణా కూడా తీవ్రంగా ప్రభావితమైందని.చాలా కాలంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఇక్కడ ప్రజలు ధర్నాలు , వంటావార్పు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పరిస్థితిని,ఈఅశాంతి ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న బాధల తీవ్రతను ప్రతిబింబిస్తుందని చిక్కాల పేర్కొన్నారు. కాబట్టి, ప్రాధాన్యతా ప్రాతిపదికన నిర్మాణం,మరమ్మత్తు పనులను వేగవంతం చేసి మంజూరు చేయబడిన రహదారి ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత విభాగాలకు సూచించడానికి స్పందించి జోక్యం చేసుకుని తక్షణ చర్య ప్రజలకు అపారమైన ఉపశమనం కలిగిస్తుందని ప్రభుత్వ పరిపాలనపై ఇక్కడ ప్రజలు విశ్వాసాన్ని పునరుద్ధరిస్తుందని చిక్కాల పేర్కొన్నారు. 21 సంవత్సరం క్రితం వేసిన రహదారే నేటికీ దర్శనం.మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు హయాంలో గత 21 సంవత్సరాల క్రితం వేసిన రహదారిపై నేటికీ సరైన నిర్మాణం జరగకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నరకయా పడుతూ ప్రజలు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.ఈ రాదారికి అక్కడక్కడ మరమ్మత్తులు చేశారే తప్ప ఏకధాటిగా నాటి నుండి నేటివరకు రహదారి నిర్మాణం చేసిన దాఖలు లేకపోవడంతో ప్రజలు విసుగెత్తిపోతున్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో మంజూరై ప్రారంభించిన ఈరహదారి పనులు ఇంకెప్పటికి పూర్తికానున్నాయో వేచి చూడాల్సిందే.

# స్వస్థ్ నారి శసక్తి పరివర్లో మోడీ సుపరిపాలనపై అవగాహన

### హాసన్ బాధలో ఆరోగ్య శిబిరం ప్రారంభం బిజెపి శ్రేణులు సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ

రామచంద్రపురం సెప్టెంబర్ 22 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సేవా పక్షోత్సవాలలో భాగంగా మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్,సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో స్వస్థ నారీ సశక్త్ పరి వార్ అభియాన్ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.బిజెపి సీనియర్ నాయకులు అనకాపల్లి బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు, డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు,మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు,మండల బిజెపి సేవా పక్వాడ కో కన్వీనర్ తోలేటి సూర్యలతో కలిసి సర్పంచ్ ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ప్రధాని మోదీ తలపెట్టిన ఈ వైద్య పరీక్షల ముఖ్యోదేశం గురించి బిజెపి నాయకులు వివరిస్తూ మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన అభివృద్ధి గురించి గ్రామస్థులకు తెలియజేశారు.మండల పి.ఎచ్.సి.అధికారి డాక్టర్ సందీప్ నాయుడు ఆధ్వర్యంలో గ్రాస్థులకు బీపీ షుగర్ వంటి రక్త పరీక్షలతో పాటు క్షయ, నోటి కేన్సర్, రొమ్ము గర్భాశయ కేన్సర్ పరీక్షలు నిర్వహించారు.










కౌమాల బాలికలకు వయో వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అంగన్వాడీ టీచర్స్ పోషకాహార స్టాల్ ఏర్పాటు చేసారు.ఈ శిబిరంలో 185 మందికి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ సందీప్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందిని సర్పంచ్ సత్కరించారు. అనంతరం బిజెపి నాయకులు మొక్కలు నాటి నేటి నుండి తగ్గిన జీఎస్టీ అమలోలులోకి వచ్చిన సందర్భంగా ప్రధాని మోడీకి, దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు పాలాభిషేకం చేసారు..

# బొండాకు ఫ్రస్టేషన్ ఎందుకు



విజయవాడ, సెప్టెంబర్ 22,టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జనసేన అంటే పడటం లేదా? ఆయన అసెంబ్లీ సమావేశాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని అనేక కోణాల్లో విశ్లేషణలు వెలువడుతున్నాయి. బొండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఆయన ఈసారి మంత్రి పదవిని ఆశించారు. కానీ జనసేనతో పాటు టీడీపీలో ఉన్న కాపు సామాజికవర్గం నేతలకు ఎక్కువ మంత్రి పదవులు ఇవ్వాల్సి రావడంతో బొండా ఉమామహేశ్వరరావుకు తాను ఆశించినట్లు మంత్రి పదవి దక్కలేదు. భవిష్యత్ లోనూ దక్కుతుందన్న గ్యారంటీ మాత్రం కనిపించడం లేదు సామాజికవర్గం.. జిల్లా కోటాలో... ఎందుకంటే బొండా ఉమామహేశ్వరరావు కాపు సామాజికవర్గం కావడంతో పాటు కృష్ణా జిల్లా కావడంతో జిల్లా కోటాలో, సామాజికవర్గం కోటాలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు భవిష్యత్ లో లేవన్నది అంచనా. ఎందుకంటే పొంగూరు నారాయణకు ఖచ్చితంగా కేబినెట్ లో కీలకంగా ఉంటారు. అదే సమయంలో కృష్ణా జిల్లా నుంచి ఇతర సామాజికవర్గానికి చెందిన నేతలకు మాత్రమే మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే జనసేన వల్లనే తనకు మంత్రి పదవి దక్కలేదన్న అక్కసు ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది. టీడీపీలో ఒక సంప్రదాయం ఉంది. ఏ సామాజికవర్గం వారిని ఆ సామాజికవర్గం వారి చేతనే విమర్శలు చేయిస్తారు. అలాడే టీడీపీ అధినాయకత్వం ఆదేశాల మేరకు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారా? లేక ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయమా? అన్నది తేలాల్సి ఉంది. కాలుష్య నియంత్రణ మండలి విభాగానని కూడా చూస్తున్న పవన్ కల్యాణ్ ను నేరుగా విమర్శించకపో?యినా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిత్వ శాఖపై విమర్శలు చేయడంతో జనసైనికులు మండిపడుతున్నారు. గతంలో అంటే 2019 లో కాపు సామాజికవర్గం టీడీపీ నేతగా బొండా ఉమామహేశ్వరరావు పవన్ కల్యాణ్ పై చేసిన విమర్శలను ఈ సందర్భంగా జనసైనికులు గుర్తు చేస్తున్నారు. అయితే దీనిపై పవన్ కల్యాణ్ కూడా ఒకింత సీరియస్ గానే ఉన్నట్లు కనపడుతుంది. ఈ విషయంలో ఆయన పర్యావరణ శాఖ అధికారుల నుంచి పూర్తి వివరాలను ఇప్పటికే తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దీనిపై ఒక రిపోర్టు ఇవ్వడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు కనపడుతున్నారని అంటున్నారు. . బొండా ఉమామహేశ్వరరావు తన నియోజకవర్గం పరిధిలో ఒక కంపెనీపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేయడమే కాకుండా, న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారని చెబుతున్నారు. కాలుష్యం వెదజల్లుతున్న ఆ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలిని బొండా ఉమామహేశ్వరరావు కోరారంటున్నాం చేసిన బొండా ఉమామహేశ్వరరావు చర్యలు తీసుకోవద్దని కోరినట్లు పవన్ కల్యాణ్ కు ఇచ్చిన నివేదికలో అధికారులు తెలిపినట్లు సమాచారం. అంటే ఇక్కడ ఏదో జరిగిందని పవన్ కల్యాణ్ కూడా అనుమానిస్తూ దీనిపై చంద్రబాబు వద్ద పంచాయతీ పెట్టాలని నిర్ణయించుకున్నారని సమాచారం. అయితే టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తాను లేవనెత్తిన ప్రశ్నలకు వెంటనే రియాక్ట్ అయ్యారని, వేగంగా స్పందించారని ట్వీట్ చేయడం చూస్తుంటే .. నాయకత్వం తలంటినట్లే కనిపిస్తుంది.ఏపీ అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నోత్తరాల సమయంలో చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించారు.

# స్పోర్ట్స్ న్యూస్

## శ్రీలంక- ఆఫ్ఘనిస్తాన్ మ్యాచ్ లో తీవ్ర విషాదం: జయసూర్య

ఆసియా కప్ 2025లో శ్రీలంక ఆల్‌రౌండర్ దునిత్ వెల్లలగేకు తీవ్ర విషాదం ఎదురైంది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం అతని తండ్రి సురంగ వెల్లలగే గుండెపోటుతో మరణించినట్లు సమాచారం అందింది. ఆయన వయసు 54 సంవత్సరాలు. అబుదాబి స్టేడియంలో గురువారం రాత్రి జరిగిన మ్యాచ్ అనంతరం ఈ ఘటన చోటు చేసుకుంది. గుండెపోటుతో ఆయన మరణించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్ నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి సూపర్ 4 దశకు అర్హత సాధించిన కొద్దిసేపటికే వెల్లాలగేకు అతని తండ్రి మరణవార్త అందింది. తండ్రి కన్నుమూసిన విషయాన్ని శ్రీలంక హెడ్ కోచ్ సనత్ జయసూర్య తెలియజేశారు. ఈ దుర్వార్త వినగానే దునిత్ వెంటనే ఇంటికి బయలుదేరినట్లు సమాచారం. దీంతో అతను ఆ టోర్నమెంట్‌లో మిగిలిన మ్యాచ్‌లలో పాల్గొనడంపై సందేహాలు నెలకొన్నాయి. మరిన్ని కనుగొనండి భారత క్రికెట్ పర్యటన స్పోర్ట్స్ వాటర్ బాటిల్ క్రీడ క్రీడా విశ్లేషణ క్రికెట్ స్ట్రీమింగ్ స్పోర్ట్స్ ఛానెల్ సబ్‌స్క్రిప్షన్ దునిత్ వెల్లలగే తండ్రి సురంగ మరణించిన విషయాన్ని శ్రీలంక మాజీ క్రికెటర్ రస్సెల్ ఆర్నాల్డ్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రస్తావించారు. ఆయనకు నివాళి అర్పించారు. గతంలో సురంగ కూడా క్రికెట్ ఆడాడని గుర్తు చేశారు. ప్రిన్స్ ఆఫ్ వేల్స్ కాలేజీ జట్టుకు కేప్టెన్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈ వార్త దునిత్‌కు ఇప్పుడే తెలిసిందని, కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోన్నానని చెప్పారు. సూపర్ 4లో అడుగుపెట్టిన విజయోత్సవాలు జట్టు జరుపుకోవట్లేదని అన్నారు. దునిత్ తండ్రి మరణించడం పట్ల శ్రీలంక మాజీ క్రికెటర్ కేప్టెన్ లసిత్ మలింగ సంతాపాన్ని తెలియజేశారు. ఈ విషాద వార్త శ్రీలంక జట్టులో విషాదఛాయలు నింపింది. వెల్లలగేకు అయిదో టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్ తోనే ఆసియా కప్ లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో ఒత్తిడికి గురయ్యాడు. రాణించలేకపోయాడు. తన నాలుగు ఓవర్లలో 49 పరుగులు సమర్పించుకున్నాడు. చివరి ఓవర్‌లో మహమ్మద్ నబీ అయిదు సిక్సర్లు కొట్టాడు. నిమిషాల వ్యవధిలో జట్టు విజయాన్ని ఆస్వాదించడం నుండి వ్యక్తిగత విషాదాన్ని ఎదుర్కొనే వరకు అతని జీవితం మారిపోయింది.



## మా కెప్టెనే పెద్ద బొకడా గాడు: షోయబ్ అక్తర్



టీమిండియా చేతిలో మరోసారి ఓడిన పాకిస్థాన్ జట్టుపై ఆ టీమ్ మాజీ పేసర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ విమర్శలు గుప్పించాడు. అసలు టీమ్‌మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో తనకు అర్థం కావడం లేదని, పదే పదే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డాడు. బ్యాటింగ్, బౌలింగ్ ఏది సరిగ్గా లేదని విమర్శించాడు. తమ కెప్టెన్ సల్మాన్ అలీ అఘానే పెద్ద బొకడా గాడని, అతని వల్ల జట్టుకు నష్టం తప్పా ఒరిగేదేం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశాడు.ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన సూపర్-4 పోరులో అద్భుత ప్రదర్శన కనబర్చిన భారత్ 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కాస్త పోటీ ఇచ్చినా.. భారత్ జోరుకు కళ్లెం వేయలేకపోయింది. అభిషేక్ శర్మ విధ్వంసకర హాఫ్ సెంచరీతో పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అక్తర్.. పాకిస్థాన్ టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు ఆటగాళ్లపై ఘాటైన విమర్శలు చేశాడు.'పాకిస్థాన్ టీమ్ మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో నాకు అస్సలు అర్థం కావడం లేదు. పదే పదే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. మిడిలార్డర్ సరిగ్గా ప్లాన్ చేయలేదు. పవర్‌ప్లేను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం లేదు. బౌలర్లను కూడా తెలివిగా ఉపయోగించడం లేదు. ఆటగాళ్ల మధ్య సరైన సమన్వయం లేదు. బౌలింగ్ లైన్స్, లెంగ్త్‌లు చాలా పేలవంగా ఉన్నాయి. ఒక చెత్త బౌన్సర్‌తో బౌలింగ్ ప్రారంభించి మూల్యం చెల్లించుకున్నారు. ఆ తర్వాత పరిస్థితులు మరింత దిగజారిపోయాయి.సల్మాన్ అలీ అఘా ఏం కెప్టెన్సీ చేస్తున్నాడో అతనికే తెలియాలి. అతనే జట్టులో బలహీనమైన వ్యక్తి. అతను ఆడుతున్న స్థానానికి అసలు అర్హుడేనా.? జట్టులో అతను ఏం చేస్తున్నాడు..? అతని మంచి వ్యక్తి కావచ్చు. కానీ ఏం లాభం..? జట్టు కోసం ఏం చేస్తున్నాడు..? తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలా రాణిస్తున్నాడా? కెప్టెన్‌గా అతను తీసుకునే నిర్ణయాలు జట్టును మరింత కష్టాల్లోకి నెట్టుతున్నాయి.'అని అక్తర్ విమర్శించాడు.భారత బ్యాటర్ల విధ్వంసంతో కెప్టెన్‌గా సల్మాన్ అలీ అఘా తడబడ్డాడు. పదే పదే బౌలర్లను మార్చాడు. అంతేకాకుండా లీగ్ దశలో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అప్పుడు కూడా అక్తర్ సల్మాన్ అలీ అఘాపై విమర్శలు గుప్పించాడు. 'మా ఐన్‌స్టీన్ బౌలింగ్ ఎంచుకోకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు.'అని సెటైర్లు పేల్చాడు.

## 'రైవలరీ' అంటూ మా ఇజ్జత్ తీసుకోవద్దు!: సూర్యకుమార్ యాదవ్

ప్రస్తుతం ఆసియా కప్ 2025 ఉత్సాహం మంచి ఊపు మీదుంది. టీమిండియా ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అజేయంగా ఉంది. భారత జట్టు ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. భారత ఆటగాళ్లు మంచి ఫామ్‌లో ఉన్నారు. గ్రూప్ దశలో పాకిస్తాన్ ను అవమానించిన తర్వాత సూపర్-4లో కూడా భారత్ వారికి మట్టి కరిపించింది. పాకిస్తాన్ అహంకారం పూర్తిగా నాశనమైంది. ఆసియా కప్ 2025 సూపర్-4 మ్యాచ్‌లో పాక్ జట్టుపై భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. పాకిస్తాన్ భారత్‌కు 172 పరుగుల లక్ష్యం ఇచ్చింది. టీమిండియా 18.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. భారత్ విజయం సాధించిన అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఓ కీలక ప్రకటన చేశాడు.క్రికెట్‌లో భారత్-పాకిస్తాన్ రైవలరీని అత్యంత గొప్పగా భావిస్తారు. కానీ ఇప్పుడు రెండు దేశాల మధ్య ఎలాంటి రైవలరీ లేదని సూర్య స్పష్టం చేశాడు. దీనికి గల కారణాన్ని కూడా ఆయన వివరించారు.పాకిస్తాన్‌ను ఓడించిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. 'మీరు ఇకపై రైవలరీ గురించి అడగడం ఆపాలి. ఒకవేళ రెండు జట్లు 15-20 మ్యాచ్‌లు ఆడి, స్కోర్ లైన్ 7-7 లేదా 8-7 అయితే దాన్ని మీరు రైవలరీ అంటారు. కానీ స్కోర్ లైన్ 10-1 లేదా 13-0 అయితే, నాకు కరెక్ట్ స్టాట్స్ తెలియదు, కానీ ఇది ఇకపై రైవలరీ కాదు.' అని సూర్యకుమార్ యాదవ్ పాకిస్తాన్ గాలి తీసినంత పని చేశాడు.టీమిండియా పాకిస్తాన్ జట్టును గత అన్ని ఫార్మాట్లలో ఆడిన 7 మ్యాచ్‌లలో ఓడించింది. ప్రస్తుతం పాకిస్తాన్ క్రికెట్లో భారత్ కంటే చాలా వెనుకబడిం ఉంది. వారి జట్టు టీమిండియాకు ఏ మాత్రం దగ్గరగా లేదు. ఈ విషయం గణాంకాల ద్వారా రుజువవుతోంది. అయితే పాకిస్తాన్ జట్టుకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడడం మాత్రం బాగా తెలుసు.. కానీ ఆడే సమయానికి వారు తేలిపోతారు. సూపర్ 4లో పాకిస్తాన్‌ను ఓడించిన తర్వాత టీమిండియా మళ్లీ వారితో కరచాలనం చేయలేదు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌పై ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ఆసియా కప్‌లో భారత్ తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 24న బంగ్లాదేశ్‌తో జరగనుంది.



## రైఫిల్ ఫైరింగ్ సెలబ్రేషన్.. ఐ డోంట్ కేర్ అంటున్న పాక్ బ్యాటర్



దుబాయ్: పాకిస్థాన్ బ్యాటర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. ఆ బ్యాటర్ తన పవర్‌ఫుల్ స్ట్రోక్స్‌తో కాసేపు అలరించాడు. 45 బంతుల్లోనే అతను 58 రన్స్ చేశాడు. ఆల్‌రౌండర్ శివం దూబే బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. అయితే పాక్ జట్టుకు మంచి ఫౌండేషన్ ఇచ్చిన ఫర్హాన్.. హాఫ్ సెంచరీ స్కోరు చేయగానే సంబరాలు జరుపుకున్నాడు. బ్యాట్‌ను రైఫిల్‌లా ఎక్కిపెట్టి.. ఫైరింగ్ చేస్తూ తన హాఫ్ సెంచరీ ఫీట్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. ఏకే47 గన్‌తో ఫైరింగ్ చేస్తున్నట్లు ఎంజాయ్ చేశాడు. దీనిపై విమర్శలు వస్తున్నాయి. క్రికెట్‌లో ఫైరింగ్ సెలబ్రేషన్ ఏందని కొందరు నెటిజన్లు ఫైర్ అవుతున్నారు.రైఫిల్ ఫైరింగ్ సెలబ్రేషన్‌పై కామెంట్ చేశాడు ఫర్హాన్. శ్రీలంకతో రేపు సూపర్ 4 మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో ఇవాళ జరిగిన మీడియా సమావేశంలో ఫర్హాన్ పాల్గొన్నాడు. గన్ ఫైరింగ్ సెలబ్రేషన్ గురించి ఎవరు ఏమి అనుకున్నా పట్టించుకోనన్నాడు. తనకు నచ్చినట్లు సెలబ్రేట్ చేసుకున్నట్లు చెప్పాడు. ఎవరేమనుకున్నా ఐ డోంట్ కేర్ అన్నాడు. ఒకవేళ మీరు సిక్సర్ల గురించి మాట్లాడితే, భవిష్యత్తులో అలాంటివి ఇంకా చూస్తారన్నాడు. సెలబ్రేషన్ మాత్రం ఆ టైంలో అలా జరిగిపోయిందన్నాడు. 50 స్కోర్ చేస్తే సెలబ్రేట్ చేసుకోను అని, కానీ ఆ క్షణంలో తన మెదడులో ఆలోచన వచ్చిందని, అందుకే ఆ ఫైరింగ్ సెలబ్రేషన్ చేసుకున్నట్లు చెప్పాడు. తన సంబరాల గురించి ప్రజలు ఎలా మాట్లాడుకుంటారో చెప్పలేనని, కానీ మిగితా సందర్భాల్లో చాలా దూకుడుగా క్రికెట్ ఆడాలన్నాడు. ఇండియాతో ఆడినప్పుడే కాదు, ప్రతి సందర్భంలోనూ దూకుడుగానే ఆడాలన్నాడు.ఇటీవల తమ జట్టు పవర్‌ప్లేలో ఎక్కువగా వికెట్లను కోల్పోయిందని, ఆ సమస్యను పరిష్కరించుకోవాలన్నాడు. మొదటి ఆరు ఓవర్లలోనే వీలైనన్ని పరుగులు చేయాలన్నాడు. పవర్‌ప్లే ఓవర్లను ఉపయోగించుకోవడం లేదని, వికెట్లను చేజార్చుకుంటున్నామన్నాడు.

## రెచ్చగొట్టే సంకేతాలు చేసిన హారీస్ రౌఫ్.. పాక్ బౌలర్ ప్రవర్తనపై విమర్శలు



దుబాయ్ : ఆసియాకప్‌లో దాయాది పాకిస్థాన్ జట్టుపై ఇండియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. సూపర్ ఫోర్ మ్యాచ్‌లో ఆదివారం ఇండియా చాలా ఈజీగా విక్టరీ కొట్టేసింది. కానీ ఆ గేమ్‌లో పాకిస్థాన్ బౌలర్ హారీస్ రౌఫ్ అనుచితంగా వ్యవహరించాడు. తన ప్రవర్తనతో అతను విమర్శల పాలవుతున్నాడు. బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో.. గ్యాలరీలోని ప్రేక్షకులు కోహ్లీ.. కోహ్లీ అంటూ అరిచారు. ఆస్ట్రేలియాలో జరిగిన టీ20 వరల్డ్‌కప్‌లో జరిగిన సంఘటనను గుర్తు చేసే రీతిలో స్టాండ్స్‌లో ఉన్న ప్రేక్షకులు కేకలు పెట్టారు. అయితే ఆ సయమంలో హారీస్ రౌఫ్ అర్థం కాని రీతిలో కొన్ని సంకేతాలు ఇచ్చాడు. విమానం కూలుతున్నట్లుగా అతను తన చేతులతో సిగ్నల్స్ ఇచ్చాడు. చేతి వేళ్లతో 6-0 అని చూపించాడు. ఆ తర్వాత విమానం కూలుతున్నట్లు సంకేతం ఇచ్చాడు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత యుద్ధ విమానాలను కూల్చామన్న సంకేతాన్ని రౌఫ్ ఇచ్చినట్లు కొందరు విమర్శకులు అంటున్నారు.దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో శిక్షణ చేస్తున్న సమయంలో కూడా పాక్ ఆటగాళ్లు 6-0 సంకేతం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాక్టీస్‌లో భాగంగా పాక్ క్రికెటర్లు ఫుట్‌బాల్ ఆడుతున్న సమయంలో ఓ బృందం 6-0తో ముందంజలో ఉన్నది. ఆ సమయంలో పాక్ ఆటగాళ్లు 6-0, 6-0 అంటూ అరవడం మొదలుపెట్టారు. భారతీయ జర్నలిస్టుల సమక్షంలో పాక్ క్రికెటర్లు కేకలు పెట్టినట్లు తెలుస్తోంది. ఏదో ఉద్దేశంతోనే పాక్ ఆటగాళ్లు అలా అరిచినట్లు కొందరు పసికట్టారు. ఆదివారం మ్యాచ్‌లో ఛేజింగ్ చేస్తున్నప్పుడు అభిషేక్ శర్మతో కూడా హారీస్ రౌఫ్ గొడవపడ్డాడు. దీంతో హారీస్ రౌఫ్ ప్రవర్తనపై ఆన్‌లైన్‌లో ట్రోలింగ్ జరుగుతోంది.సూపర్ ఫోర్ మ్యాచ్‌లో ఇండియా ఆరు వికెట్ల తేడాతో పాక్‌పై గెలిచింది. భారత బ్యాటర్లు అభిషేక్ శర్మ, గిల్ చెలరేగిపోయారు. ఆ ఇద్దరూ తొలి వికెట్‌కు 105 రన్స్ జోడించారు. అభిషేక్ 74, శుభమన్ 47 రన్స్ చేశారు.

## టీ20ల్లో చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ..

ఆసియా కప్‌లో భారత్ జైత్రయాత్ర కొనసాగుతున్నది. సూపర్-4లో పాకిస్థాన్‌ను 6 వికెట్ల తేడాది మట్టికరిపించింది. దాయాది నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని మరో 7 బాల్స్ మిగిలి ఉండగానే ఛేదించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ శుభ్‌మన్ గిల్ టీమ్‌ఇండియాకు మంచి ఓపెనింగ్ ఇచ్చారు. అభిషేక్ శర్మ ఫోర్లు, సిక్సులతో పాక్ బౌలర్లను ఓ ఆటాడుకున్నాడు. ఈ క్రమంలో టీ20ల్లో తక్కువ బాల్స్‌లో 50 సిక్సులు కొట్టిన బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. కేవలం 331 బంతుల్లోనే 50 సిక్సులు బాదిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఆ రికార్డు వెస్టిండీస్ ఆటగాడు ఈవిన్ లూయిస్ పేరుపై ఉన్నది. అతడు 366 బంతుల్లో ఈ ఫీట్ సాధించాడు. మూడో స్థానంలో ఆండ్రే రస్సెల్ ఉండగా, హజ్రతుల్లా జాజై (అఫ్గానిస్థాన్), టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 350 బంతుల్లో 50 సిక్సులు కొట్టిన వారి జాబితాలో నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు.ఇక ఈ మ్యాచ్‌లో 39 బంతుల్లోనే 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 74 రన్స్ చేసిన అభిషేక్ మరో రికార్డును కూడా సొంతం చేసుకున్నాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే సిక్సర్ బాదాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో రెండుసార్లు తొలి బంతికే సిక్స్‌లు బాదిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.



# ఉప్పు తెల్లది కాదు నల్లది వాడండి.. నల్ల ఉప్పు అద్భుతాలు చూడండి!



మనం సాధారణంగా వంటలలో ఉప్పును వాడుతాం. అయితే చాలామంది వంటలు తెల్ల ఉప్పునే వాడుతారు. కానీ తెల్ల ఉప్పు కంటే నల్ల ఉప్పు వాడటం చాలా మంచిదని నల్ల ఉప్పుతో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు. అసలు నల్ల ఉప్పు, కాలా నమక్ తో ఉండేటువంటి ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం. నల్ల ఉప్పుతో ఆరోగ్యం నల్ల ఉప్పు ఆరోగ్యానికి చాలా మంచిది. ఆయుర్వేదంలో వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి నల్ల ఉప్పును ఉపయోగిస్తారు. భారతీయ వంటల్లో కూడా దీనికి ప్రత్యేకమైన స్థానం ఉంది. రుచిని పెంచడానికి శాకాహార వంటకాలలో ముఖ్యంగా దీనిని ఉపయోగిస్తారు. అటువంటి నల్ల ఉప్పు మన బరువు తగ్గడానికి చాలా ఉపయోగపడుతుంది. జీర్ణక్రియను మెరుగు పరచడంతో పాటు వెయిట్ లాస్ అవ్వడానికి నల్ల ఉప్పు దోహదం చేస్తుంది. నల్ల ఉప్పుతో ఈ అనారోగ్యాలకు చెక్ మన శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను నల్ల ఉప్పు నిర్వహిస్తుంది. దీనివల్ల కండరాల నొప్పుల నుండి ఉపశమనం కలుగుతుంది. గ్యాస్, కడుపుబ్బరం మరియు అజీర్ణ సమస్యలను తగ్గించడానికి నల్ల ఉప్పు దోహదం చేస్తుంది. శరీరంలో మలబద్ధకాన్ని తగ్గించి మోషన్ నార్మల్ గా అయ్యేలా చేస్తుంది. మన పేగు కదలికలను సులభతరం చేస్తుంది. నల్ల ఉప్పు జీర్ణ ఎంజైముల విడుదలను ప్రేరేపిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. వీరు నల్ల ఉప్పును ఎక్కువ వాడటం మంచిది కాదు నల్ల ఉప్పులో ఉండే ఖనిజాలు చర్మ ఆరోగ్యానికి, జుట్టు ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న నల్ల ఉప్పును అధిక రక్తపోటు, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వాడకుండా ఉంటేనే మంచిది. ఎందుకంటే నల్ల ఉప్పులో సోడియం శాతం ఎక్కువగా ఉంటుంది. దీనిని ప్రతిరోజు నుండి పావు స్పూను నుండి అర టీ స్పూన్ల మధ్య తీసుకుంటే మంచిది. తెల్ల ఉప్పు కన్నా నల్ల ఉప్పు బెస్ట్ నల్ల ఉప్పును ఎక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది కాదని చెబుతారు. మనం సహజంగా ఉపయోగించే తెల్ల ఉప్పు కంటే, దీంట్లో మన ఆరోగ్యానికి దోహదం చేసే అనేక ఖనిజాలు ఉంటాయి. అందుకే నల్ల ఉప్పు తెల్ల ఉప్పు కంటే మంచిదని సిఫార్సు చేస్తారు.

# 'కిస్‌మిస్' ను మిస్ చేస్తున్నారా..? ఇలా తీసుకుంటే బోలెడు లాభాలు..!





ఇంట్లో సేమియా, పాయసం, పరమాన్నం.. ఇలా ఏం చేసినా అందులో కిస్‌మిస్(ఎండు ద్రాక్ష) ను వేయడం మనకు అలవాటుగా ఉంటుంది. అయితే వీటిని తింటే బరువు పెరుగుతామేమోనన్న భయంతో కొంతమంది ఉంటారు. అయితే ఇవి ఆరోగ్యానికి ఎంతో అవసరం అని వైద్యులు చెబుతున్నారు. ఎండుద్రాక్షలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయని అంటున్నారు. కిస్ మిస్ లో ఫైబర్, ప్రోటీన్లు, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్ వంటి పోషకాలు ఉంటాయి.. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. కిస్ మిస్ లో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండటం ద్వారా ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి అలాగే అనారోగ్యాలను నివారిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఎండు ద్రాక్షను నానబెట్టి తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిదని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కిస్ మిస్ సాధారణంగా తీపిగా ఉంటాయి. కాబట్టి వీటిని లడ్డూలు, పాయసం, స్వీట్స్ తయారీలో వాడతారు. అలాగే వీటిని రాత్రి నానబెట్టుకుని పరగడుపున తీసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్యులు వివరిస్తున్నారు. కిస్ మిస్ లో ఐరన్ శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. అందువల్ల దీన్ని తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇక పొటాషియం, ఫైటో న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎండ ద్రాక్షలో ఎక్కువగానే ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామాలు చేసే అలవాటు ఉన్న వారు కిస్‌మిస్ తీసుకుంటే అలసట రాదట. ఆకలిగా ఉన్నప్పుడు కిస్‌మిస్ తింటే తక్షణ శక్తిని పొందొచ్చని వైద్యులు వివరిస్తున్నారు.


# పచ్చి పల్లీలను తింటున్నారా? అయితే ఇది మీ కోసమే!



చాలామంది పల్లీలను ఇష్టంగా తింటారు. కొందరు వేరు శనగ గింజలను ఉడకబెట్టుకుని తింటే, కొంతమంది వేయించుకొని తింటారు. మరికొంతమంది పచ్చివే ఇష్టంగా తింటారు. అసలు పచ్చి పల్లీలు తినడం మంచిదేనా? పల్లీలు తింటే ఏమవుతుంది? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. పచ్చి పల్లీల లో బోలెడు పోషకాలు ఉంటాయి. ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పల్లీలలో ముఖ్యంగా విటమిన్ ఈ ఉంటుంది. మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఫైబర్ , యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పచ్చి పల్లీలు తింటే ఈ లాభాలు పచ్చి పల్లీలను తినడం మంచిదే. పచ్చి పల్లీలను తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. పచ్చి పల్లీలను తినడం వల్ల ఇందులో ఉండే మోనోసాచురేటెడ్ ఫ్యాట్స్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచడానికి దోహదం చేస్తుంది. పచ్చి పల్లీలతో ఎముకల బలం పెరుగుతుంది. పల్లీలు మన ఎముకలను లోపల నుండి బలోపేతం చేస్తాయి. పల్లీలతో బరువుకు, ఏజింగ్ సమస్యలకు చెక్ పల్లీలలో ఉండే ఫైబర్ కారణంగా ఆకలి నియంత్రణలోకి వస్తుంది. ఫలితంగా మనం బరువును కూడా తగ్గవచ్చు. పల్లీలు వృద్ధాప్యం దరిచేరకుండా నిత్య యవ్వనం తో ఉండేలా చేస్తాయని కొంతమంది చెబుతారు. వయసు మీద పడ్డట్టు కనిపించకుండా, శరీరం పైన ముడతలు రాకుండా నున్నగా ఉంచేలా పల్లీలు చేస్తాయి. పల్లీలను పరిమిత మోతాదులో తింటే డయాబెటిస్ కంట్రోల్ లోకి వస్తుంది. ముఖ్యంగా ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడుతుంది. పల్లీలు ఎక్కువ తింటే అనవసరమైన రోగాలు అయితే పచ్చి పల్లీలను తినడం మంచిదే అయినప్పటికీ వీటిని ఎక్కువ మోతాదులో తినడం మాత్రం మంచిది కాదు . పచ్చి పల్లీలను అధికంగా తింటే అనవసరమైన ఇబ్బందులు వస్తాయి. పచ్చి పల్లీలను అధికంగా తినడం వల్ల బరువు పెరిగే సమస్య వస్తుంది. జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. పల్లీలు తింటే ఇలానే తినాలి అలర్జీలతో బాధపడేవారు పచ్చి వేరుశనగ గింజలను తినకుండా ఉంటేనే మంచిది. ఒకవేళ తినాలనుకుంటే నానబెట్టి లేదా ఉడికించి తింటే మంచిది. మొత్తం మీద పల్లీలను ఏ రూపంలో తీసుకున్నా ఆరోగ్యమే కాబట్టి నిరభ్యంతరంగా పల్లీలను తినవచ్చు. కాకుంటే పరిమిత మోతాదులో తినడమే ముఖ్యం. పరిమిత మోతాదులో తినకుంటే బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది.

# మటన్ పాయ సూప్.. తాగితే మామూలు శక్తి కాదు!

మటన్ తో చేసిన చాలా పదార్థాలు మన శరీరానికి బలాన్ని ఇస్తాయి. మటన్ తో చేసిన సూప్స్ అంతే బలాన్ని ఇస్తాయి. మొఘల్ కాలంలో వారు అధిక ప్రాధాన్యత ఇచ్చిన మటన్ మరాగ్ సూప్ ఎంతయితే మన శరీరానికి బలం ఇస్తుందో.. మటన్ పాయ సూప్ కూడా మన శరీరానికి బలాన్ని ఇస్తుంది. ఈరోజు మనం గొర్రె లేదా మేక ఎముకలతో తయారుచేసే మటన్ పాయ సూప్ గురించి తెలుసుకుందాం. మటన్ పాయా సూప్ లో ఫుల్ పోషకాలు మటన్ పాయ సూప్ యొక్క ఆరోగ్య ప్రయోజనాలను గురించి తెలుసుకుందాం. మటన్ పాయ సూప్ గొర్రె లేదా మేక కాళ్ల నుండి చేసే ఒక సాంప్రదాయమైన వంటకం. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో దీనిని చాలామంది ఇష్టపడతారు. మటన్ పాయ సూప్ లో ప్రోటీన్లు, కొల్లాజిన్, విటమిన్ ఏ, విటమిన్ బి, విటమిన్ సి, మరియు ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఏనుగంత బలం!" మటన్ పాయా సూప్ తో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఇది మనకు అనేక రకాలుగా ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. గొర్రె లేదా మేక కాళ్ళను అల్లం వెల్లుల్లి, పసుపు, ఉప్పు, కారం, గరం మసాలా వంటి వాటితో కలిపి మెత్తగా ఉడికించి ఈ సూప్ ను తయారు చేస్తారు. ఈ సూప్ మన కీళ్ల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సూప్ ని తీసుకోవడం వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది." మటన్ పాయా సూప్ మటన్ పాయ సూప్ తో మన చర్మ ఆరోగ్యం తో పాటు, జుట్టు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. దీనిలో కొల్లాజెన్ అధికంగా ఉండటం వల్ల ఇది మన స్కిన్ ముడతలు రాకుండా కాపాడుతుంది. చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. మన జుట్టును బలంగా చేస్తుంది. మటన్ పాయ సూప్ లో కీళ్ల ఆరోగ్యానికి మేలు చేసే కొల్లాజెన్ ఉంటుంది. దీంతో కీళ్ల నొప్పులు తగ్గడానికి ఇది దోహదం చేస్తుంది. మటన్ పాయా సూప్ తో ఈ లాభాలు అయితే ఇది మీ కోసమే!" మటన్ పాయ సూప్ మన జీర్ణ ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. మన శరీరానికి శక్తిని అందించడమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బలహీనంగా ఉన్నవారు మటన్ పాయ సూప్ తాగితే వారి బలహీనత తగ్గుతుంది. శరీరానికి సత్వరం శక్తిని అందించి మన శరీరానికి కావలసిన పోషకాలను మటన్ పాయ సూప్ అందిస్తుంది. మటన్ పాయ సూప్ ఎముకలకు బలాన్ని ఇస్తుంది. గొప్ప గుణాలు ఉన్న మటన్ పాయ సూప్ టేస్ట్ చేయండి ముఖ్యంగా బోన్ ఫ్యాక్చర్ అయిన వారు ఈ సూప్ తాగితే త్వరగా కోలుకుంటారని చెబుతారు. అంతేకాదు దగ్గు, జలుబు వంటి సాధారణ అనారోగ్యాల నుండి కూడా ఇది ఉపశమనం కలిగిస్తుంది. శస్త్ర చికిత్సలు చేసిన వారికి కూడా ఈ మటన్ పాయ సూప్ చాలా హెల్దీ అని చెబుతారు. మరి ఇన్ని గొప్ప గుణాలున్న మటన్ పాయ సూప్ మర్చిపోకుండా తయారు చేసుకుని తాగేయండి.



# రంగులు వద్దు.. జుట్టును నల్లబరిచే ఈ ఆయుర్వేదిక్ నూనె తయారు చేసుకుని వాడండి!

చాలామందికి చిన్న వయసులోనే జుట్టు తెల్ల పడిపోతుంది. ఇది ప్రస్తుత సమాజంలో అతిపెద్ద సమస్య. చిన్న పెద్ద తేడా లేకుండా జుట్టు తెల్లబడే సమస్యతో ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది. ఇక తెల్ల జుట్టు సమస్య వచ్చినవారు మార్కెట్లో దొరికిన రకరకాల రంగులను వినియోగిస్తూ జుట్టు రంగును మారుస్తున్నారు. అయితే జుట్టు రంగు మార్చడానికి మార్కెట్లో దొరికే కలర్స్ ఉపయోగించాల్సిన అవసరం లేదు. జుట్టు కోసం ఇంట్లోనే తయారు చేసుకునే ఆయిల్ ఇంట్లోనే ఒక ఆయుర్వేదిక్ ఆయిల్ తయారు చేసుకుని దానిని ఒక క్రమ పద్ధతిలో వాడితే మంచి రిజల్ట్స్ ఉంటుందని చెబుతున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. జుట్టు నల్లబడటానికి మనం ఇంట్లోనే కొన్ని వస్తువులతో ఆయిల్ ను తయారు చేసుకోవచ్చు. జుట్టును నల్లబరిచే ఆయిల్ తయారు చేసుకోవడానికి మనకు కరివేపాకు, ఎండిపోయిన ఉసిరికాయ ముక్కలు లేదా ఉసిరి పొడి, బృంగరాజ్, కొబ్బరి నూనె కావాలి. మరిన్ని కనుగొనండి సహజ ఆయిల్స్ నూనె ఆయుర్వేదిక్ హెయిర్ ట్రీట్మెంట్ సహజ హెయిర్ కలరింగ్ వీటితో జుట్టు నల్లబడే ఆయిల్ ముందుగా కొబ్బరి నూనెను తీసుకొని అందులో ఉసిరి పొడి, బృంగరాజ్ చూర్ణం, కరివేపాకు పొడి వేసి నూనెను బాగా మరిగించాలి. కరివేపాకు, బృంగరాజ్, ఉసిరి లోని జుట్టుకు మేలు చేసే మంచి గుణాలన్నీ నూనెలోకి దిగుతాయి. ఆ తర్వాత దీనిని వడపోసి బాటిల్లో స్టోర్ చేసుకోవాలి. ప్రతిరోజు రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు రాసుకుని, ఉదయాన తలస్నానం చేయాలి. ఇలా చేస్తే కుదుళ్ల నుండి జుట్టు నల్లబడుతుంది. నూనెలో ఇవి కూడా యాడ్ చెయ్యండి జుట్టుకు నూనెను అప్లై చేసుకునే ముందు కాస్త గోరువెచ్చగా చేసి అప్లై చేస్తే మరింత మెరుగైన ఫలితం ఉంటుంది. తెల్ల జుట్టుని నల్లగా మార్చడంలో ఉసిరి ఎంతో బాగా పనిచేస్తుంది. ఉసిరిలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టుకు తగిన పోషణ ను ఇచ్చి జుట్టు రంగును పునరుద్ధరిస్తాయి. కరివేపాకులో మెలనిన్ ఉంటుంది. విటమిన్ బి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్ళు తెల్లబడకుండా కాపాడుతుంది. వీటితో తెల్ల జుట్టు నల్లగా కరివేపాకులో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండటం వల్ల జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. ఇక బృంగరాజ్ లో జుట్టుకు మేలు చేసే ఎన్నో ఆయుర్వేద గుణాలు ఉంటాయి. జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడానికి, చుండ్రును తగ్గించడానికి, తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి బృంగరాజ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ నూనె తయారు చేసుకుని వాడండి కొబ్బరి నూనెలో జుట్టుకు మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. కొబ్బరి నూనె జుట్టును హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, లారిక్ ఆమ్లం జుట్టుకు మేలు చేస్తాయి. ఇన్ని మంచి లక్షణాలు ఉన్న వీటితో తయారుచేసిన ఈ నూనె మీ తెల్ల జుట్టును నల్లబరచటమే కాకుండా, జుట్టు బాగా పెరగడానికి కూడా దోహదం చేస్తుంది.



# 'నాన్? స్టిక్' పాత్రలు వాడకంపై వైద్యులు ఏం చెబుతున్నారు..?

ప్రస్తుతం పతి ఇంట్లో నాన్ స్టిక్ వంట గిన్నెలు వాడుతున్నారు. నాన్ స్టిక్ లో కూరగాయలు మాడిపోవడం, రుచి తగ్గిపోవడం జరగదు. అలాగే ఈ పాత్రలు శుభ్రం చేసుకోవడానికి కూడా సులువుగా, సౌకర్యవంతంగా ఉంటాయి. అందుకే ఇటీవలి కాలంలో ప్రతి ఇంట్లో నాన్ స్టిక్ పాత్రలు వాడుతున్నారు. అయితే నాన్ స్టిక్ పాన్ లు వాడడం అంత మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. నాన్ స్టిక్ ప్యాన్ ల మీద పాలిటెట్రాఫ్లోరోఎథిలిన్ అనే పదార్థంతో పూత పూసి ఉంటుంది. ఆహారం అంటకుండా, వేడిని తట్టుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. అలాగే టెఫ్లాన్ నేరుగా క్యాన్సర్ కారకం కాదని నిపుణులు చెబుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల వద్ద ఈ ఖఉఈఇ పెర్ఫ్లోరోక్టానోయిక్ యాసిడ్ తో సహా విషపూరిత పొగలను విడుదల చేస్తుందని స్పష్టం చేస్తున్నారు. ఈ పొగలు "పాలిమర్ ఫ్యూమ్ ఫీవర్" అని పిలిచే ఫ్లూ లాంటి లక్షణాలకు దారితీయవచ్చని చెబుతున్నారు. మరిన్ని కనుగొనండి ఆరోగ్యం వీడియో వార్తా సేవలు జ్యోతిష్యం సేవ ప్రయాణ చిట్కాలు వ్యాపార వార్తా సేవలు ' టెఫ్లాన్?ఖఈూం వాడిన పాన్?లను ఉపయోగిస్తే లివర్, కిడ్నీ, టెస్టిస్ క్యాన్సర్లు, థైరాయిడ్ పనితీరు, పిల్లల్లో ఎదుగుదల వంటి వాటిపై ప్రభావం చూపుతుందని వైద్యులు చెబుతున్నారు. అంతేకాక పాన్ లపై కోటింగ్ ఆహారంలో కలిసి జీర్ణ సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.






# అవికా గోర్ పెళ్లి ముహూర్తం ఫిక్స్.. డేట్ చెప్పేసిన హీరోయిన్!



'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్ తో దేశవ్యాప్తంగా ఫేమస్ అయ్యి ప్రేక్షకుల మనసును గెలిచింది అవికా గోర్. అలా సీరియల్ తర్వాత 'ఉయ్యాల జంపాల' సినిమాతో ఏకంగా హీరోయిన్ గా టాలీవుడ్లోకి అడుగుపెట్టింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో అటు రాజ్ తరుణ్ కి ఇటు అవికా గోర్ కెరీర్ కి పెద్ద ప్లస్ అయింది. అలా ఈ సినిమాకి వచ్చిన గుర్తింపుతో అవికా గోర్ వెంటనే లక్ష్మీ రావే మా ఇంటికి, సినిమా చూపిస్త మావా, ఎక్కడికి పోతావు చిన్నవాడా, రాజు గారి గది-3, పాప్ కార్న్, ఉమాపతి వంటి సినిమాల్లో నటించింది. అలా సినిమాల్లో వచ్చిన గుర్తింపుతో పలు షార్ట్ ఫిలిమ్స్ కూడా చేసింది. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా పెళ్లి చేసుకోబోతున్నట్టు ప్రకటించింది. మరి ఈ హీరోయిన్ పెళ్లి ఎప్పుడు అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. అవికా గోర్ గత కొద్ది సంవత్సరాల నుండి సామాజిక కార్యకర్త అయినటువంటి మిలింద్ చంద్వానీతో ప్రేమలో ఉన్న సంగతి మనకు తెలిసిందే. వీరిద్దరూ ఈ ఏడాది జూన్ లో ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. అయితే తాజాగా ఓ ఇంగ్లీష్ వెబ్సైట్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన పెళ్లికి సంబంధించిన డేట్ ని ప్రకటించింది అవికా గోర్. తాజాగా ఆ ఇంటర్వ్యూలో అవికా మాట్లాడుతూ.."మేమిద్దరం సెప్టెంబర్ 30న పెళ్లి చేసుకోబోతున్నాం" అంటూ ప్రకటించింది. హోస్ట్ కళ్లు తెరవాలి అంతేకాదు నాకు ఎప్పుడూ ప్రోత్సాహాన్ని ఇస్తూ అన్నివేళలా నాతో ఉండే భాగస్వామిని పొందినందుకు నేను ఎంతో సంతోషంగా ఉన్నాను.నేను ఓ అదృష్టవంతుడిని పెళ్లి చేసుకోబోతున్నందుకు హ్యాపీగా ఫీల్ అవుతున్నాను అంటూ అవికా గోర్ చెప్పుకొచ్చింది. అవికా గోర్ తన పెళ్లి డేట్ ని ప్రకటించిన సమయంలో అక్కడే ఉన్న అవికా గోర్ తల్లి కాస్త ఎమోషనల్ అయింది. అలాగే తన కెరీర్ గురించి మాట్లాడుతూ.." 2008 నుండి నేను ప్రేక్షకులు గుర్తించదగ్గ స్టేజ్ లో ఉన్నాను.నా సినీ కెరీర్ లో ప్రేక్షకులు నాకు ఎంతో మద్దతు ఇచ్చారు. వాళ్లు కూడా నా ఈ వివాహ బంధంలో భాగం కావాలనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని చెప్పాను. అలాగే చిన్నతనంలో నేను నా పెళ్లి గురించి ఎన్నో కలలు కన్నాను. ఇప్పుడు ఈ కొత్త అధ్యాయంతో నా చిన్ననాటి కల నెరవేరుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది".. అంటూ అవికా గోర్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం అవికా గోర్ తన పెళ్లికి సంబంధించిన డేట్ ప్రకటించడంతో చాలామంది అభిమానులు ఖుషి అవుతున్నారు. ఇక అవికా గోర్ మిలింద్ ఇద్దరు 2020లో మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా కలుసుకున్నారు. అప్పటి నుండి వీరి మధ్య ఫ్రెండ్షిప్ ఏర్పడి ప్రేమకి దారి తీసి.. పెళ్ళి వరకు వెళ్ళింది. మరోవైపు అవికా గోర్ నటించిన పతి పత్ని పంగా అనే వెబ్ సిరీస్ త్వరలో విడుదల కాబోతోంది.



# ఓజీ ట్రైలర్: పవన్ కళ్యాణ్ ఊచకోత.. తలలు జాగ్రత్త!


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుజిత్ కాంబినేషన్ లో వస్తున్న ఓజీ సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. డివివి దానయ్య నిర్మాణం నిర్మాణంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా తప్పకుండా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అని ఇదివరకే వచ్చిన అప్డేట్స్ ద్వారా ఒక క్లారిటీ వచ్చేసింది. దీంతో సినిమా ట్రైలర్ కోసం కూడా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూశారు. ఇక ఎట్టకేలకు ఆదివారం సినిమా ఈవెంట్లో చాలామంది ఫాన్స్ డైరెక్ట్ గా ట్రైలర్ చూశారు. ఇక కొద్ది సేపటి క్రితం యూట్యూబ్ లో అందరూ చూసేలా ఆ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ట్రైలర్ తో సినిమా మీద ఉన్న అంచనాలు మరింత పెరిగేలా ఉన్నాయి. ముఖ్యంగా తమన్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాకు ప్రధాన ఆయుధంలా కనిపిస్తోంది. సినిమాలోని ప్రతి క్యారెక్టర్ కూడా చాలా పవర్ఫుల్ గా మాఫియా బ్యాక్ డ్రాప్ లో ప్రజెంట్ చేసినట్లుగా కూడా అర్థమవుతుంది.




గన్స్ మాఫియా డీల్స్ నేపథ్యంలో సినిమా పవర్ఫుల్ కంటెంట్ తో ఉంటుంది అని దర్శకుడు క్లారిటీ ఇచ్చేశాడు. ఒకప్పుడు ముంబైలో ఊచకోత కోసిన ఓజాస్ గంభీర అజ్ఞాతంలోకి వెళ్లి ఫ్యామిలీతో ఉండడం, ఆ తరువాత మళ్ళీ అతని కోసం శత్రువులు మాఫియా సామ్రాజ్యం ఎదురుచూడడం వంటి అంశాలు సినిమా స్పాన్ ను తెలియజేస్తున్నాయి. ఇక అలాంటోడు మళ్లీ ముంబైలోకి అడుగుపెడితే ఎలా ఉంటుంది అనే హుక్ పాయింట్ క్యూరియసిటిని క్రియేట్ చేస్తోంది. ముంబై వస్తున్నాను..తలలు జాగ్రత్త.. అనే డైలాగ్ తోనే హీరో క్యారెక్టర్ గా హై వోల్టేజ్ గా ఉండబోతున్నట్లు కూడా అర్థమవుతుంది. ఇక అతని చేతిలో కత్తి, విలన్స్ ను ఊచకోత కోయడం కూడా మరొక లెవెల్ లో ఉంటుంది అని రెండు మూడు సన్నివేశాలతోనే క్లారిటీ ఇచ్చేశారు. సినిమా లో ముఖ్యంగా విలన్స్ గ్యాంగ్స్ ని కూడా చాలా గ్రాండ్ గా చూపించినట్లుగా తెలుస్తోంది. బాలీవుడ్ ప్రముఖ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇందులో ఒక మెయిన్ విలన్ గా కనిపించబోతున్నాడు. ఇక అతనికి సంబంధించిన బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా డిఫరెంట్ గా ఉంది. సినిమాలో యాక్షన్ ఎలిమెంట్స్ అలాగే బ్యాక్ డ్రాప్ కథ కూడా ప్రధాన ఆయుధంగా కనిపిస్తోంది.

# బిగ్‌బాస్‌లో నెపో కిడ్స్ అరాచకం.. హోస్ట్ కళ్లు తెరవాలి

ఇండియాలో బిగ్‌బాస్ రియాల్టీ షో కి ఉన్న ఆధరణ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోషల్ మీడియాలో ఎప్పుడూ చూసినా బిగ్‌బాస్ కి సంబంధించిన విషయాల గురించి మాట్లాడుతున్న వారు చాలా మంది ఉంటారు. ప్రస్తుతం సౌత్ లో ముఖ్యంగా తెలుగు బిగ్‌బాస్ సాగుతున్న విషయం తెల్సిందే. ఇదే సమయంలో హిందీలో బిగ్‌బాస్ సీజన్ 19 నడుస్తోంది. గత సీజన్స్ మాదిరిగానే ఈ సీజన్‌కి హోస్ట్‌గా బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ వ్యవహరిస్తున్నాడు. ఎప్పుడూ సల్మాన్ ఖాన్ పై ఏదో ఒక తరహాలో విమర్శలు వస్తూనే ఉంటాయి. ఫలానా కంటెస్టెంట్ విషయంలో సల్మాన్ పాజిటివ్‌గా ఉంటున్నాడు. ఆయన తప్పు చేసినా మందలించడం లేదు, వేరే వాళ్లు చిన్న తప్పు చేస్తే పెద్ద శిక్షలు వేస్తున్నాడు అని సల్మాన్ ఖాన్ గురించి పదే పదే వినిపించే విమర్శలు ఇవి. అవే ఈసారి కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈసారి నెపొటిజం అనేది ప్రముఖంగా వినిపిస్తోంది. బిగ్‌బాస్ షో లో నెపో కిడ్స్ గొడవ బిగ్‌బాస్ షో లో ఉన్న కొందరు నెపోకిడ్స్ డామినేషన్ చేస్తున్నారు. వారు తాము పెద్ద సెలబ్రిటీలం అన్నట్లుగా ఫీల్ అవుతూ టీవీ సీరియల్స్‌లో నటించే వారిని, కొందరు సోషల్ మీడియా సెలబ్రిటీలను అవమానిస్తూ మాట్లాడుతున్నారు. తాము చెప్పినట్లుగా వినాల్సిందే అన్నట్లుగా వారు రూల్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వాళ్లు ఏం చేసినా కూడా సల్మాన్ ఖాన్ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నాడు. ఆ మధ్య అమల్ చేసిన ఒక ప్రాంక్ వివాదాస్పదం అయినా కూడా సల్మాన్ ఆ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఆ వారం ఖచ్చితంగా అమల్ ను చాలా సీరియస్‌గా సల్మాన్ ఖాన్ తిడుతాడు అని అనుకున్న వారికి షాక్ ఇచ్చిన సల్మాన్ మరోసారి అదే తీరును కనబర్చాడు. సల్మాన్ ఇతరుల పట్ల ఉన్నట్లుగా ఆ నెపో కిడ్స్ విషయంలో ఉండటం లేదు అనేది మరింత బలంగా వినిపిస్తోంది. గౌరవ్ ఖన్నా, బసీర్ అలీ గొడవ ఇటీవల ఒక ఎపిసోడ్‌లో గౌరవ్ ఖన్నా, బసీర్ అలీ మధ్య మాట మాట పెరిగి గొడవకు దారి తీసింది. ఆ వివాదంలో అమల్ జోక్యం చేసుకున్నాడు. ఇద్దరి మధ్య గొడవ జరుగుతున్నప్పుడు ఇద్దరిని సముదాయించాల్సి ఉంటుంది. కానీ అమల్ గొడవను మరింతగా సీరియస్ అయ్యేలా గౌరవ్ పట్ల అసభ్యకరంగా, అభ్యంతరకర వ్యాఖ్యలు చేశాడు. గౌరవ్‌ను గతంలో తాను ఒక సీరియల్‌లో చేసిన నటనను విమర్శిస్తూ అమల్ కామెంట్స్ చేయడంతో వివాదం మరింత సీరియస్ అయింది. అంతే కాకుండా గౌరవ్ ను ఫట్టు అని కూడా అమల్ పిలిచాడు. బిగ్‌బాస్ హౌస్‌లో ఉండే అర్హత లేదని, వెంటనే బయటకు వెళ్లి పోవాలంటూ అమల్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. ఆ వ్యాఖ్యలు చేసే అర్హత తనకు లేదనే విషయం ఆయన మరిచి పోయినట్లు ఉన్నాడు అంటూ నెటిజన్స్, బిగ్‌బాస్ ప్రేక్షకులు తీవ్రంగా మండి పడుతున్నారు. బిగ్‌బాస్‌లో అమల్ వివాదాస్పద వ్యాఖ్యలు ఇలాంటి వారిని సల్మాన్ ఖాన్ ఎందుకు మందలించడం లేదు అన్నాడు. గౌరవ్ వెనుక కూడా అమల్, బసీర్ లు జాత్యాహంకారా వ్యాఖ్యలు సైతం చేయడంను చూపించారు. ఇంట్లో వాతావరణం వీరి వల్ల చాలా దెబ్బతింటుంది. అయినా కూడా సల్మాన్ ఖాన్ కళ్లు తెరిచి చూడటం లేదు అంటూ ప్రేక్షకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం వీరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. మరో వైపు వారికి మద్దతు ఇచ్చే వారు సమర్థిస్తూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తూ వస్తున్నారు.



# బీచ్ లో చెల్లితో సందడి చేసిన సాయి పల్లవి..ఫోటోలు వైరల్!

సాయి పల్లవి.. 'ప్రేమమ్' సినిమా ద్వారా మలయాళ చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన ఈమె.. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటించిన 'ఫిదా' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే.. "భానుమతి.. ఒక్కటే పీస్..హైబ్రిడ్ పిల్ల" అంటూ భారీ పాపులారిటీ అందుకుంది. ఇందులో తెలంగాణ యాసలో చక్కగా ఒదిగిపోయింది సాయి పల్లవి. ఆ తర్వాత సెలెక్టివ్ గా పాత్రలు ఎంచుకుంటూ "లేడీ పవర్ స్టార్" అనే బిరుదును కూడా సొంతం చేసుకుంది. అంతేకాదండోయ్ చాలా సెలెక్టివ్ గా పాత్రలు ఎంచుకుంటూ పాత్రకు ప్రాధాన్యతనిస్తూ తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంది. ముఖ్యంగా గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే సాయి పల్లవి.. చాలా సెలెక్టివ్ గానే సినిమాలు చేస్తోంది అని చెప్పడంలో సందేహం లేదు. ఈ క్రమంలోనే సౌత్ లో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈమె అటు బాలీవుడ్ లో కూడా రెండు సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే అమీర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ నటిస్తున్న రొమాంటిక్ చిత్రం 'ఏక్ దిన్' అనే సినిమాతో బాలీవుడ్ రంగ ప్రవేశం చేస్తోంది. ఈ సినిమా 2025 నవంబర్ 27న విడుదల కాబోతోంది. ఈ సినిమాతో పాటు రణబీర్ కపూర్ తో కలిసి 'రామాయణం' అనే సినిమాలో నటిస్తోంది. ఇందులో సీత పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమయ్యింది సాయి పల్లవి. అంతేకాదు రెండు భాగాలుగా రాబోతున్న ఈ సినిమాను సుమారుగా రూ.4వేల కోట్లకు పైగా బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఒకవైపు బాలీవుడ్ లో వరుస సినిమాలను ప్రకటిస్తూ బిజీగా మారిన సాయి పల్లవి.. మరొకవైపు కాస్త సమయం దొరికితే వెకేషన్ కి వెళ్లి ఎంజాయ్ చేస్తోంది. అందులో భాగంగానే ఇటీవలే వివాహం చేసుకొని విదేశాలలో సెటిల్ అయిన తన చెల్లెలు పూజా కన్నన్ ఇంటికి వెళ్లింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే అక్కడ తన చెల్లితో కలిసి బీచ్ కి సరదాగా వెళ్ళింది. అందుకు సంబంధించిన ఫోటోలను పూజా కన్నన్ ఇన్స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో ఈ ఫోటోలు కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. వీరిద్దరూ ఇసుకలో ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా స్విమ్ చేస్తూ.. అందుకు సంబంధించిన ఫోటోలను కూడా ఈ అక్కాచెల్లెళ్ళు సోషల్ మీడియాలో షేర్ చేశారు. అభిమానులు ఇన్నాళ్లకు సాయి పల్లవిని ఇలా చూడడం మనసుకు హాయిగా ఉంది అంటూ కామెంట్లు పెడుతున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**